ఓరుగల్లు పరస్పర సహాయక సహకార మహా సమాఖ్య,

వరంగల్

CRP ల శిక్షణ కరదీపిక

(రి. నెం AMC/WGL/ DCO/2011/3332)

ఇ.నెం. 3-4-711/1, గణేశ్ నగర్, న్యూ రాయపుర, హన్మకొండ – 506001. హన్మకొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం.

ఈమెయిల్ : omswarangal4@gmail.com, warangaloms@gmail.com

CEO mam mundumata

విషయసూచిక

క్ర.సం	విషయం	పేజి నెం
1	(CRP) సామాజిక కార్యకర్త అంటే ఎవరు	1
2	CRP లు ఎందుకు	1
3	CRP కి ఉండ వలసిన అర్హతలు	1
4	పేదరిక విశ్లేషణ	2
5	పేదరిక నిర్మూలనకు 7 మెట్లు	3
6	మహిళా సాధికారత యొక్క ఉద్దేశ్యం	3-4
7	గ్రామస్థాయిలో అప్పు ఇచ్చే వ్యక్తులు/సంస్థలు - లాభాలు - నష్టాలు	5
8	సంఘం అంటే ఏమిటి?	6
9	సంఘం నిర్మాణం	7
10	SHG OB ల విధులు భాద్యతలు	7
11	నాయకత్వం	8
12	సంఘం యొక్క కట్టుబాట్లు (3 రకాల కట్టుబాట్లు)	8-10
13	పంచసూత్రాలు	10
14	సంఘంలో పొదుపు చేయడం వలన లాభాలు	10
15	సంఘం సమావేశం జరుపుకునే పద్ధతి	11
16	మంచి సంఘం లక్షణాలు	12
17	సంఘం సమావేశం యొక్క లాభాలు	12-13
18	ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం	13-15
19	కుటుంబ జీవనోపాదుల ప్రణాళిక HLP	15-16
20	ఆరోగ్యమే-మహాభాగ్యము (FNHW)	17-21
21	జెండర్	22-24
22	భీమా పథకాల అమలు	24-26
23	VO అంటే ఏమిటి ? లాభాలు / కమిటీలు	26-27
24	పుస్తక నిర్వహణ	27
25	SHG బుక్ కీపర్	28
26	సంఘం పుస్తకాల రకాలు	28
27	సమవేశ తీర్మాణ పుస్తకము (మినిట్స్)	29-35
28	స్వయం సహాయక సంఘం ఆర్థిక లావాదేవీల సమగ్ర సమాచార పుస్తకం/పత్రం	36-39
29	సభ్యుల వ్యక్తిగత పాస్ పుస్తకం	40-42
30	సంఘాన్ని ఆడిట్ చేయడం వలన లాభాలు/ ఆడిట్ నివేదిక	43-50

CRP ల మాడ్యుల్

1. (CRP) సామాజిక కార్యకర్త అంటే ఎవరు ?

CRP అనగా స్వయం సహాయక సంఘం ద్వారా కనీసం 4 సంవత్సరాల అనుభవం కలిగి స్వయం ఉపాధి ద్వారా పేదరికం నుండి బయటపడి గ్రామ సంఘంలో కనీసం 2 సంవత్సరాల అనుభవం కలిగి సంఘాలలో పుస్తక నిర్వహణ చేస్తు తమ జీవిత పాఠాలను ఇతరులకు చెప్పేవారిని (CRP) సామాజిక కార్యకర్త అంటారు

2. CRP లు ఎందుకు?

1. ప్రజా సంస్థలు, స్వయం సహాయక సంఘాలు, గ్రామైక్య సంఘం, మండల సమాఖ్యల ద్వారా పేదరికం నుండి బయటపడవచ్చు అనే నమ్మకాన్ని కలిగించడానికి
2. నిరుపేద, పేద ప్రజలలో ఆత్మ విశ్వాసం పెంచడానికి
3. నిరుపేదలు ఏర్పరుచుకున్న సంస్థలను సుస్థిరంగా వారే నడిపించుకునే విధంగా చేయడానికి
4. సంఘాలు, గ్రామైఖ్య, మండల సమాఖ్యల, నిర్మాణం, నిర్వహణ మరియు మంచి లక్షణాల గూర్చి పూర్తి అవగాహన కల్పించడానికి
5. CRP ల అనుభవాలను పంచి సంఘ సభ్యులలో చైతన్యం తీసుకరావాడానికి

3. a. CRP కి ఉండ వలసిన అర్హతలు:-

1. CRP సంఘం “A” గ్రేడ్ లో ఉండాలి
2. సంఘంలో కనీసం నాలుగు సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలి
3. సంఘంలో కనీసం 8 చిన్న అప్పులు 2 లేదా 3 పెద్ద అప్పులు తీసుకొని సక్రమంగా చెల్లించాలి
4. CRP సంఘం గ్రామ సంఘంలో సభ్యత్వం కలిగి వారి కట్టుబాట్లను పాటించాలి
5. CRP కి కనీసం 22 సంవత్సరాల వయసు కలిగి ఉండాలి
6. CRP కనీసం ఏడవ తరగతి చదివి ఉండాలి
7. CRP కి సంఘం యొక్క పుస్తక నిర్వహణపై అవగాహన కలిగి ఉండాలి

b. సామాజిక కార్యకర్త యొక్క గుణ లక్షణాలు:-

1. సమయపాలన పాటించాలి
2. సంఘం సబ్జెక్టుపై అవగాహన కలిగి ఉండాలి
3. అంకితభావం కలిగి ఉండాలి.
4. నీతి నిజాయితీగా ఉండాలి.
5. వ్యక్తిత్వ వికాసం కలిగి ఉండాలి
6. క్రమశిక్షణతో జీవించాలి.
7. అందరినీ సమానంగా చూడాలి.
8. ఓపిక మరియు సహనం కలిగి ఉండాలి
9. పేదల పట్ల గౌరవం కలిగి ఉండాలి
10. సంఘంలో తమ తోటి సభ్యులను ప్రేరేపిస్తూ మంచిగా మాట్లాడే నైపుణ్యం కలిగి ఉండాలి

4.పేదరిక విశ్లేషణ

a.పేదరిక నిర్వచనం:- కనీస అవసరాలైన తిండి, బట్ట, ఇల్లు, విద్య, వైద్యం సరియైన స్థాయిలో పొందలేని పరిస్థితిని "పేదరికం" అంటారు.

b.పేదలు ఎవరు :-1) నిత్య కూలీలు

2) భూమి లేనివారు
3) వలస కూలీలు
4) ఒంటరి స్త్రీలు
5) బాలకార్మికులు
6) దీర్ఘకాలిక రోగులు
7) వికలాంగులు
8) వృద్ధులు(తోడు లేని వారు)
9) వెట్టిచాకిరి చేసేవారు
10) బిక్షాటన చేసేవారు
11) నిరక్షరాస్యులు

c. పేదరికానికి మూల కారణాలు:-

1) ఐకమత్యం లేకపోవడం
2) వనరులు సమృద్ధిగా లేక పోవడం
3) నైపుణ్యాలు లేకపోవడం
4) పెట్టు బడులు లేక పోవడం
5) సామాజికి అనిచివేత/ప్రభుత్వ పథకాల పై అవగాహణ లేకపోవడం



d. పేదరికం పెంచే కారణాలు :-

1) అవసరానికి పెట్టుబడులు దొరకక పోవడం
2) మూఢనమ్మకాలు
3) అనవసరమైన ఖర్చులు
4) సోమరితనం
5) జీవనోపాదుల పెంపు పై అవగాహన లేకపోవడం
6)చెడు అలవాట్లు (మధ్యపానం,ధూమపానం, గుట్కా, తంబాకు, డ్రగ్స్)
7) నిరక్షరాస్యత
8) లింగ వివక్షత
9) వెట్టిచాకిరి
10) మార్కెటింగ్ వ్యవస్థ పైన అవగాహన లేకపోవడం
11) దీర్గకాళిక వ్యాదులు



e. మహిళలపై పేదరిక ప్రభావం:-

1) కుటుంబ పోషణ భారం మహిళలపై పడడం

2) కుటుంబ సభ్యులకు సేవ చేయడం

3) స్త్రీ అవసరాలకు కుటుంబంలో తగినంత ప్రాధాన్యత లేకపోవడం

4) స్త్రీలకు పోషకాహార లోపం

5) స్త్రీలకు నిర్ణయాధికారం లేకపోవడం

6) వేతనంలో తేడాలు ఉండడం

7) సాంఘిక భద్రత లేకపోవడం

8) మహిళలకు స్థిరాస్తులు తక్కువగా ఉండడం

5. పేదరిక నిర్మూలనకు 7 మెట్లు :-

1) పేదలను గుర్తించుట

2) పేదలను ఐకమత్యం చేయుట

3) నైపుణ్యాలను పెంపొందించుట

4) సరియైన జీవనోపాదులు ఎంచుకోవడం

5) పెట్టుబడులను సమకూర్చుకొనుట

6) సామాజిక సమస్యలపై పోరాడే శక్తిని అందించడం

7) పేదలకు రక్షణ కవచం ఏర్పాటు చేయుట

6. a.మహిళా సాధికారత యొక్క ఉద్దేశ్యం

1. మహిళలను ఐకమత్యం చేయుట కొరకు వారికి సహాయం అందించుటకు ప్రయత్నం చేయడం
2. మహిళలు తమ సంస్థలలో వారి అభివృద్ధికి సంబంధించిన నిర్ణయాలు తీసుకోవడంలో ప్రత్యక్షంగా పూర్తి స్థాయిలో పూర్తి భాగస్వాములు అయ్యేవిధంగా తయారు చేయడం
3. మహిళలు తమ అవసరాలను గుర్తించి వారి సంస్థల ద్వారా వారికి అవసరమైన సహాయాన్ని పొందేలాగా చూడటం
4. తమ సంస్థలను సొంతంగా నిర్వహించుకునే సామర్థ్యాన్ని పెంపొందించటం
5. ఉన్న వనరులను ఉపయోగించుకునే విధంగా అవగాహన కల్పించడం
6. వారి హక్కుల గురించి వారికి అవగాహన కల్పించడం
7. వారి తెలివి తేటలను, విశ్వాసాన్ని పెంచడం మరియు వారి పనికి సంబంధించిన అంశాల గురించి తెలియ పరచడం

8. పేద కుటుంబాల అభివృద్ధికి వారిని ఒక ఆయుధంగా తయారు చేయడం
9. తమ జీవితాలపై తాము నియంత్రణ కలిగి ఉండే విధంగా చేయడం
10. కుటుంబంలో వారికి గుర్తింపు, హోదా, గౌరవం కల్పిస్తూ వారు తీసుకునే నిర్ణయాలలో మహిళలకు సమానమైన భాగస్వామ్యం కల్పించే విధంగా చూడటం
11. కుటుంబంలో మహిళల నైపుణ్యాలను పెంపొందించి వారి కుటుంబం యొక్క అభివృద్ధిలో సహాయపడే విధంగా చేయడం
12. సమాజంలో వారికి గౌరవం, సమానత, గుర్తింపు రావాడానికి మహిళలకు అవకాశాలు కల్పించడం
13. సాంఘిక దురాచారాలు, బాల్య వివాహాలు, నిరాక్షరాస్యత, గృహహింస, దోపిడీ మరియు మూఢ నమ్మకాల నుండి బయటపడి గౌరవప్రదంగా జీవితాన్ని గడిపేలా చేయడం

b.మహిళలకు సాధికారత ఎందుకు ?

1. పేదరికంలోని మహిళలు పేదరికంతో పాటు కుటుంబ నిర్వాహణ బాధ్యతను నిర్వర్తిస్తారు
2. పేదరికంలోని మహిళలు పూర్వ కాలం నుండి స్వేచ్ఛ, సమానతలలో అనచివేయబడ్డారు
3. పేదరికంలోని మహిళలు గృహహింస మరియు ఇతర సమస్యలకు గురి కాబడ్డారు
4. పేదరికంలోని మహిళలకు తమ స్వంత సంపాదనపై వారికి అధికారం లేదు
5. పేదరిక కుటుంబంలోని మహిళలు బాల్య వివాహాలకు గురి అవుతున్నారు
6. పేదరిక కుటుంబాలలోని మహిళలు ఉన్నత విద్యకు దూరమవుతున్నారు
7. పేదరిక కుటుంబాలలోని మహిళలు పౌష్టికాహార లోపం సమస్యలతో బాధపడుచున్నారు
8. మహిళలకు ఒకే రకమైన పని వేతనాలలో వ్యత్యాసం
9. పేదరిక కుటుంబాలలోని మహిళల పట్ల లింగవివక్షత
10. సమాజంలో మహిళలు చేసే పనికి గుర్తింపు లేక పోవడం

7.గ్రామస్థాయిలో అప్పు ఇచ్చే వ్యక్తులు/సంస్థలు - లాభాలు - నష్టాలు

సంస్థ పేరు	లాభం	నష్టం
షావుకారులు, వడ్డీవ్యాపారులు, దుకాణ దారులు, బంధువులు, స్నేహితులు	1) సమయానికి అప్పు దొరుకుతుంది 2) అవసరం ఉన్నంత అప్పు దొరుకుతుంది 3) కాగితాల ఖర్చు తక్కువ (డాక్యుమెంట్ ఖర్చు) 4) జమానత్ దారులు అవసరం లేదు	1. పండించిన దాన్యాన్ని తక్కువ ధరకు ఇవ్వాలి 2. తూకంలో తరుగుదల 3. అధిక వడ్డీ 4. వెట్టిచాకిరి 5. అవమానాలను ఎదుర్కోవలసి ఉంటుంది 6. అమ్మిన ధాన్యానికి ఒకేసారి డబ్బులు ఇవ్వరు 7. తక్కువ కూలీ ఇస్తారు 8. సోమ్మును కుదువ పెట్టడం
ప్రభుత్వ సంస్థలు (ఉదా: బ్యాంకు) ప్రైవేటు సంస్థలు, మైక్రో ఫైనాన్స్	1) తక్కువ వడ్డీ 2) వాయిదాల ప్రకారం చెల్లింపులు చేయవచ్చు 3) అప్పు చెల్లించిన తర్వాత మళ్లీ అప్పు పొందవచ్చు 4) (మర్యాద లభిస్తుంది) అవమానాలు ఉండవు	1) అవసరానికి అప్పు దొరకదు 2) అప్పు ఎంత అవసరమో అంత అప్పు దొరకదు 3) ఆస్థిని కుదువ పెట్టనిదే అప్పు ఇవ్వరు 4) కాగీతాల ఖర్చు ఎక్కువ 5) జమానత్ దారులు అవసరం 6) నిత్యావసరాలకు అప్పు దొరకదు
స్వయం సహాయక సంఘం	1) సమయానికి అప్పు దొరుకుతుంది 2) ఇంటి వద్దనే అప్పు దొరుకుతుంది 3) అన్ని అవసరాలకు అప్పు దొరుకుతుంది 4) అప్పు వాయిదాలు స్వంతంగా నిర్ణయించు కోవచ్చు 5) కాగీతాల ఖర్చు ఉండదు 6) జమానత్ గాని వస్తువు కుదువ పెట్టడం గాని ఉండదు 7) అవమానం అస్సలే ఉండదు 8) అప్పు మళ్లీ మళ్లీ దొరకును 9) చెల్లించిన వడ్డీలో కూడా భాగం ఉంటుంది 10) ఎంత అవసరమైతే అంత అప్పు దొరుకుతుంది	1) సంఘం ఆర్థిక స్థితి తక్కువగా ఉండడం వలన ఇతర సంస్థల పై ఆధార పడవలసి వస్తుంది 2) సంఘ ప్రారంభ దశలో పెద్ద అప్పులు దొరకవు



8. a.సంఘం అంటే ఏమిటి?

ఒకే రకమైన సమస్యలతో సతమతమౌతున్న కొంత మంది వ్యక్తులు (మహిళలు) ఒక ఆశయాన్ని సాధించుటకు అందరు కలిసి చర్చించి, పరిష్కరించుకొంటూ, కలిసికట్టుగా ముందుకు సాగే జట్టును సంఘం అంటారు.

b. సంఘం ఎందుకు ?

1. పేద - నిరుపేద కుటుంబాలలో ఐకమత్యం తేవడానికి
2. పేద - నిరుపేద కుటుంబాలలోని మహిళల సమస్యలను చర్చించి నిర్ణయం తీసుకొనుట కొరకు
3. పేద - నిరుపేద మహిళల జ్ఞానాన్ని మరియు శక్తిని పెంచుకొనుట కొరకు
4. స్వంత మరియు దగ్గరలోని వనరులను గుర్తించి, వారి అభివృద్ధికి ఉపయోగించుకొనుటకు.
5. నాయకత్వ లక్షణాలు పెంపొందించుకొనుటకు
6. సామాజిక మరియు ఆర్థిక విషయాలపైన అవగాహన కల్పించుట కొరకు
7. ప్రభుత్వ పథకాలను చట్టం ద్వారా పొందుట కొరకు
8. మహిళలకు రక్షణ కవచంగా పని చేయుటకు
9. మహిళలలో స్వేచ్ఛ మరియు సమానత్వాన్ని పొందడానికి

c. మహిళలకే సంఘం ఎందుకు?

సంఘం – లాభాలు

1. ఆర్థిక స్వావలంబన పెంపొందించుటకు స్త్రీలకు సంఘాలు అవసరం
2. స్త్రీలు స్వేచ్ఛను పెంపొందించుకోవడానికి సంఘం అవసరం
3. కుటుంబ అవసరాలు మహిళలకే తెలుస్తాయి
4. స్త్రీలకు ప్రభుత్వ పరంగా అందాల్సిన సహాయాన్ని పొందడానికి వీలుంది.
5. ప్రభుత్వ పథకాల అమలులో మహిళల భాగస్వామ్యం ఉండడం కోసం సంఘాలు అవసరం.
6. కుటుంబంలో, సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న అన్యాయాన్ని ఎదురించే శక్తిని పెంపొందించడానికి సంఘం అవసరం
7. సంఘం ద్వారా సాంఘిక భద్రతను పొందడానికి
8. మహిళల వ్యక్తిగత సమస్యలను పరిష్కరించుకోవడానికి సంఘం అవసరం
9. నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడానికి
10. మహిళా సాధికారత సాధించుకోవటం కోసం

9. a.సంఘం నిర్మాణం:-

1. ఒక ప్రాంతంలో నివసించే 10 నుండి 15 మంది పేద-నిరుపేద మహిళలతో సంఘాన్ని ఏర్పాటు చేయాలి
2. అందరి అనుమతితో సంఘానికి పేరు నిర్ణయించుకోవాలి
3. సభ్యులందరు కలిసి నిరుపేద సభ్యురాలి యొక్కఆర్ధిక స్థితిని బట్టి పొదుపు నిర్ణయించాలి
4. సభ్యులందరి అనుమతితో అధ్యక్షురాలిని, కార్యదర్శిని ఎన్నుకోవాలి
5. సభ్యులందరు కలిసి సంఘ స్థాయి శిక్షణ తీసుకోవాలి
6. సభ్యులందరు కలిసి సంఘం సక్రమమైన పద్ధతిలో నడుపుటకు కట్టుబాట్లు తయారు చేసుకోవాలి

b. సంఘాన్ని ఏర్పాటు చేసేటప్పుడు గుర్తుంచుకోవలసిన విషయాలు

1. సంఘంలో చేరే మహిళ పేద లేక నిరుపేద సభ్యురాలై ఉండాలి
2. సంఘంలో చేరే మహిళల వయస్సు 18 నుండి 50 సం॥ రాల వరకు ఉండాలి
3. ఒక కుటుంబం నుండి ఒక మహిళను మాత్రమే సభ్యురాలిగా తీసుకోవాలి
4. ఒక మహిళ ఒక సంఘంలో మాత్రమే సభ్యత్వం కలిగి ఉండాలి
5. బ్యాంకులు మరియు ఇతర(ఆర్థిక) సంస్థలలో బకాయి (డిపాల్టర్) దారులుగా ఉండకూడదు
6. సంఘంలో చేరిన మహిళ ఎటువంటి రాజకీయ పదవిని కలిగి ఉండకూడదు
7. అదే గ్రామానికి చెందిన మహిళ అయి ఉండాలి

10.a సంఘం అధ్యక్షురాలి బాధ్యతలు

1. సంఘ సమావేశంకు హాజరై సమావేశం సక్రమంగా జరిగేటట్లు చూడాలి.
2. సమావేశంను క్రమ పద్ధతిగా నడిపించాలి.
3. సమావేశంలో చర్చించాల్సిన అంశాల గురించి సంఘ సభ్యుల ద్వారా అజెండా తయారు చేయాలి.
4. సంఘం ఆర్థిక లావాదేవిలలోబ్యాంకు చెక్కుల పై సంతకం చేయాలి.
5. సంఘం తరుపున ప్రాతినిధ్యం వహించాలి.
6. సంఘం యొక్క నిర్వాహణ మరియు పుస్తకాలను భద్రంగా కాపాడాలి మరియు సంఘ పుస్తకాలను తన ఆధీనంలో ఉంచుకోవాలి

b.సంఘం కార్యదర్శి బాధ్యతలు

1. సంఘ సమావేశం నిర్నయించిన సమయానికి నిర్ణయించిన స్థలం లో ఏర్పాటు చేయాలి.
2. సమావేశంలోనే సంఘ పుస్తకాలను బుక్ కీపర్ చేత వ్రాయించాలి
3. సంఘం ఆర్థిక లావాదేవిలు జరుపుటలో అధ్యక్షురాలుకు సహాయకారిగా ఉండాలి.
4. సంఘంలో చెక్కు ద్వారా ఆర్థిక లావాదేవిలు జరిపినప్పుడు అధ్యక్షురాలితో సహా చెక్కులపై సంతకం చేయాలి.
5. సంఘం యొక్క బ్యాంకు పాస్ పుస్తకాలు మరియు చెక్ బుక్ ను తన ఆధీనంలో ఉంచుకోవాలి.
6. సంఘం యొక్క ఆడిట్ చేయించి, ఆడిట్ యొక్క సమగ్ర సమాచారం సభ్యులకు చదివి వినిపించాలి.

11.a.నాయకత్వం నిర్వచనం :- నాయకత్వానికి ప్రత్యామ్నాయ నిర్వచనాలు ఉన్నాయి. అందరికి సంబంధించిన ఒక లక్ష్యాన్ని చేధించడానికి ఒక వ్యక్తి ఇతరుల సహాయం మరియు మద్దతు తో ముందుకు నడిపించే ఒక సాంఘిక ప్రభావాత్మకమైన ప్రక్రియను " నాయకత్వం" అంటారు

b.నాయకత్వము 4 రకాలు:-

1. నిరంకుశ నాయకత్వం :- (సింహం, రాళ్లు)
2. గందర గోళ నాయకత్వం:- (కోతి, మట్టి)
3. నామమాత్రపు నాయకత్వం:- (తాబేలు, నీల్లు)
4. ప్రజాస్వామ్య నాయకత్యం :- (చీమలు, చక్కర)

c. నాయకత్వ మార్పిడి ఎందుకు ?

1. సంఘ సభ్యులలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి
2. ఆర్థిక లావాదేవిలు జరుపుటలో సభ్యులందరికి నైపుణ్యాలు పెంపొందించుటకు
3. బ్యాంకు లావాదేవిలు సులువుగా జరుపుటకు
4. గ్రామస్థాయి అధికారులతో బ్యాంకు సిబ్బందితో మరియు ప్రభుత్వ అధికారులతో మాట్లాడే నైపుణ్యం పెంపొందించుటకు.
5. పుస్తక నిర్వాహణ మరియు తనిఖీ చేసే నైపుణ్యాలు పెంపొందించుటకు.

d. నాయకత్వ లక్షణాలు:

1. భవిష్యత్ ప్రణాళిక కలిగి ఉండాలి.
2. సంఘం యొక్క అభివృద్ధి కోసం నిరంతరం అభ్యసిస్తూ ఉండాలి
3. స్వంత మరియు సంఘం విలువలకు కట్టుబడి ఉండాలి.
4. తమతోటి సభ్యులకు ప్రాతినిధ్యం వహిస్తూ ఉండాలి.
5. స్వంత నిర్ణయాలకు సభ్యులను ప్రేరేపితం చేయకూడదు.
6. సంఘం మీద జవాబు దారి తనం ఉండాలి.
7. వినయం, విధేయతలు కలిగి ఉండాలి.
8. స్వీయ క్రమశిక్షణకు కట్టుబడి ఉండాలి.
9. భావోద్వేగానికి గురికాకూడదు.
10. సభ్యులతో సత్సంబంధాలు కలిగి ఉండాలి.

12. సంఘం యొక్క కట్టుబాట్లు

a.సమావేశం కట్టు బాట్లు

1. సంఘ సమావేశము కొరకు ఒక నిర్నీతమైన తేది, స్థలము మరియు సమయం నిర్ణయించుకోవాలి.
2. సంఘ సభ్యులు నిర్ణయించుకున్న సమయానుసారంగా సమావేశములో హాజరు కావాలి
3. సంఘ సభ్యులు గుండ్రంగా కూర్చుని ఏజెండా అనుసారంగా సమావేశాన్ని నడిపించుకోవాలి.

4. సభ్యులందరి (పొదుపు, అప్పుకిస్తీ, వడ్డి జరిమాన) అన్ని లావాదేవీలు సంఘ సమావేశము లోనే జమ చేయాలి.
5. సభ్యుల అవసరాన్ని గుర్తించి సంఘం నుండి మంజూరి చేయాలి.
6. శిక్షణ పొందిన బుక్ కీపర్ చేత సంఘం యొక్క అన్ని పుస్తకాలు సమావేశములోనే వ్రాయించాలి.
7. ప్రతి సమావేశము ఆ సమావేశము యొక్క అధ్యక్షురాలిని ఎన్నుకోవాలి ఆమె ఇంటి దగ్గరనే ఆమె అధ్యక్షతనే సమావేశము జరుపుకోవాలి.
8. సంఘ సమావేశము సామాజిక సమస్య మరియు ప్రభుత్వ పథకాల గురించి చర్చించి నిర్ణయం తీసుకోవాలి.
9. సంఘ సమావేశము లోనే ముగింపు నిల్వ ఆ సమావేశము యొక్క అధ్యక్షురాలి దగ్గరనే ఉంచాలి. తదుపరి సమావేశము ఎవరి ఇంటి వద్ద అనేది ఆ సమావేశములోనే నిర్ణయం తీసుకోవాలి.
10. సంఘ సమావేశము చివరిలో బుక్ కీపర్ ఆ రోజు సమావేశము తీర్మానం చదివి వినిపించాలి మరియు సభ్యులందరి సంతకాలు తీసుకోవాలి.
11. సంఘ సమావేశము తదుపరి అభ్యక్షురాలు ఎవరు అనేది చర్చించి నిర్ణయం తీసుకోని సభ్యులందరికి తెలియజేసి సమావేశమును ముగించాలి.

b.ఆర్థిక పరమైన కట్టు బాట్లు

1. సంఘంలో సభ్యులందరు కలిసి పొదుపును నిర్ణయించుకోవాలి.
   ఉదా: నిరుపేద సభ్యురాలి స్థితిని బట్టి పొదుపును నిర్ణయించుకోవాలి.
   - (A) సాధారణ పొదుపులు
   - (B) విద్య / జెండర్
   - (C) ఆరోగ్య పొదుపులు
2. సంఘం కట్టుబాట్ల ప్రకారం పొదుపు/అప్పు వడ్డీ క్రమం తప్పకుండా చెల్లించాలి.
3. సంఘంలో సభ్యులందరు కలిసి వడ్డీ రేటును మరియు జరిమానాను నిర్ణయించుకోవాలి.
4. బుక్ కీపర్ కు పని తీరును బట్టి సంఘం యొక్క విధి నుండి వేతనం చెల్లించాలి
5. సంఘం, గ్రామ సంఘం నిర్ణయించిన కట్టుబాట్ల ప్రకారం అసలు+వడ్డీ, జరిమానాలు చెల్లించాలి.
6. ప్రతినెల సంఘంలో కట్టుబాట్ల ప్రకారం గ్రామ సంఘంలో మరియు బ్యాంకులో లావా దేవీలు జరపాలి
7. సంఘం కట్టు బాట్ల ప్రకారం సభ్యత్వ రుసుము వాటాధనం, చెల్లించాలి.
8. (ప్రతి నెల బ్యాంకులో జమ చేయడానికి సంఘంలో ఉన్న ప్రతీ ఒక్క సభ్యురాలికి అవకాశం ఇవ్వాలి
9. సభ్యురాలి అవసరాన్ని బట్టి అప్పులు ఇవ్వాలి
10. సంఘంలో M.C.P. ఆధారంగా ఆ సంఘం సభ్యులకి అప్పు మంజూరి చేయాలి
11. సంఘంలో కట్టుబాట్లు పాటించని సభ్యులకు జరిమానాలు వసూలు చేయాలి

c.సామాజిక పరమైన కట్టుబాట్లు

1. సంఘంలో కుల, మత విభేదాలు ఉండకూడదు
2. సంఘ సభ్యులందరు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసుకుని ఉండాలి
3. సభ్యురాలు తన యొక్క పరిసరాలు మరియు తన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
4. గ్రామ సభలో జరిగే సామాజిక కార్యక్రమాలలో హాజరు కావాలి
5. నిరక్ష్యరాస్యులకు సంతకాలు నేర్పించాలి
6. సంఘ సభ్యులందరి పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించేలా ప్రోత్సహించాలి
7. బాల కార్మికులను మరియు బాల్య వివాహాలను జరపకుండా ఆపాలి
8. సామాజిక సమస్యలపైన అవగాహన కల్పించాలి.
9. ఉదా: గృహహింస, మధ్యపాన నిషేదం, మూడనమ్మకం, వరకట్నం, లింగ వివక్షత, చెడు అలవాట్లు మొదలగునవి

13. పంచసూత్రాలు:

1. క్రమం తప్పని సమావేశాలు
2. క్రమం తప్పని పొదుపులు
3. క్రమం తప్పని అప్పు మంజూరి
4. క్రమం తప్పని అప్పు వసూలు
5. శిక్షణ పొందిన బుక్ కీపర్ చేత పుస్తక నిర్వహణ

14. సంఘంలో పొదుపు చేయడం వలన లాభాలు:-

1. భవిష్యత్తు అవసరాలకు ఉపయోగపడుతుంది
2. పొదుపు చేసుకోవడం వలన ఇతరులపై ఆధారపడే అవసరం ఉండదు
3. పొదుపు చేయడం వలన ధైర్యం పెరుగుతుంది
4. పొదుపు భావన (అలవాటు) వలన వృధా ఖర్చులు తగ్గుతాయి
5. పొదుపు చేయడం వలన సమాజంలో గౌరవం దొరుకుతుంది
6. పొదుపు చేయడం ద్వారా నిత్యవసరాలు పూర్తి చేయవచ్చు
7. మహిళలు పొదుపు చేసే స్పూర్తి తో వృధా ఖర్చులు తగ్గిస్తారు
8. పొదుపులు చేయడం వలన ఇతర సంస్థల (Bank, VO, MS) నుండి ఆర్థిక సహాయం పొందవచ్చు
9. పొదుపు చేసే అలవాటు వలన ఆర్థిక ప్రణాళిక తయారు చేసుకునే ఆలోచన శక్తి పెరుగుతుంది
10. పొదుపు చేయడం వలన జీవనోపాధులను ఏర్పాటు చేసుకుని పేదరికాన్ని దూరం చేయవచ్చు

15. సంఘం సమావేశం జరుపుకునే పద్ధతి :-

1. సభ్యులందరు గుండ్రంగా కూర్చోవలెను
2. సభ్యులందరు ఒకరికొకరు చేతిలో చేయి కలిపి సంఘ ప్రార్థన గీతాన్ని పాడవలెను
3. ఈ సమావేశానికి అధ్యక్షురాలిని ఎన్నుకొని ఈ సమావేశాన్ని నిర్వహించవలెను
4. సభ్యులందరు కలిసి ఒకరి తరువాత ఒకరు పరిచయాలు చేయవలెను (పేరు, సంఘంపేరు, సంఘంలో హోదా)
5. ఈ సమావేశపు అధ్యక్షరాలి అనుమతితో బుక్ కీపర్ సభ్యుల హాజరు తీసుకోవలెను
6. గత సమావేశ తీర్మానాలను బుక్ కీపర్ ద్వారా చదివి వినిపించిన తరువాత సభ్యులందరు సమీక్ష చేయవలెను
7. ప్రస్తుత సమావేశం సక్రమంగా జరుపుట కొరకు సభ్యులందరు కలసిఈ సమావేశం యొక్క ఎజెండాను తయారు చేసుకోవలెను
8. సభ్యులందరు వారి యొక్క పొదుపు, అప్పులకిస్తీలు, వడ్డీలు, జరిమానాలు వాయిదాల ప్రకారం ఈ సమావేశపు అధ్యక్షురాలి వద్ద జమ చేయవలెను

9. అధ్యక్షురాలు సభ్యురాలు ఇచ్చిన డబ్బు అందినట్లు అందరికి చూపిస్తూ డబ్బు అందరికి కనబడేటట్లు తమ వద్ద వుంచుకొని పాసుపుస్తకంను బుక్ కీపర్ కు ఇచ్చి పొదుపు మొత్తం నమోదు చేయించాలి
10. సమావేశంలో జరిగిన లావాదేవీలను సభ్యులందరికి తెలియపరచి, బ్యాకు పాసుబుక్ మరియు నగదు జమ చేసిన రశీదును చూపించి, ఆ బ్యాంకు రశీదులను సమావేశ పుస్తకంలో పిన్ చేయాలి
11. సంఘ సమావేశంలో జరిగిన జమలు-చెల్లింపులను చదివి వినిపించాలి
12. సమావేశంలో సమాజిక సమస్యలు మరియు ప్రభుత్వ పథకాలపై చర్చ చేయాలి
13. సంఘ సమావేశంలో సంఘ ప్రతినిధులు గ్రామసంఘ EC సమావేశంలో జరిగిన అంశాలను అందరికి తెలియ పరచాలి
14. సంఘం యొక్క మాస నివేదికను తయారు చేయించాలి
15. వచ్చే సమావేశము ఏ సభ్యురాలి ఇంటిదగ్గర జరపడానికి నిర్ణయించారో సభ్యులందరికి తెలియ జేయాలి
16. సంఘ సమావేశం చివరలో తీర్మానం చదివి వినిపించి సభ్యుల సంతకాలు చేయించాలి
17. ఈ సమావేశంలో నగదు బ్యాంకులో జమ చేసే వారి పేరు తీర్మానంలో నమోదు చేయాలి
18. బ్యాంకు నుండి నగదు విత్ డ్రా మరియు చెక్కు ద్వారా లావా-దేవీలు జరిపినట్లయితే అట్టి వివరాలు తీర్మాణ పుస్తకంలో నమోదు చేసి సభ్యులకు తెలియచేయాలి

16. మంచి సంఘం లక్షణాలు:

1. క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలి
2. క్రమం తప్పకుండా సమావేశానికి సభ్యులందరు హాజరు కావాలి
3. పంచసూత్రాలను సభ్యులందరు పాటించాలి
4. సంఘం బుక్ కీపర్ కు సంఘ ఆదాయం నుండి గౌరవ వేతనం చెల్లించాలి
5. ప్రతి నెల బ్యాంకులో ఆర్థిక లావాదేవిలు తప్పకుండా జరుపాలి
6. సంఘంలోని నిరుపేద - పేదల అవసరాలను గుర్తించి అప్పు మంజూరీ చేయవలెను
7. సంఘం నిర్వహణ కై మంచి నియమాలను ఏర్పరచుకుని వాటిని తప్పకుండా పాటించాలి
8. సభ్యులందరు సంఘ స్థాయి 3 రోజుల శిక్షణలో పాల్గొనాలి
9. సంఘం సమావేశమును ప్రతి సభ్యురాలి ఇంటి వద్ద నిర్వహించాలి
10. సంఘం ప్రతినిధులను 2 సం॥రాల కు ఒక్కసారి మార్పు చేసుకోవాలి
11. సంవత్సరములో ఒక్కసారి తప్పని సరిగా పుస్తకాల తనిఖీ చేసి ఆడిట్ చేయించాలి
12. సంఘంలోన ప్రతి విషయాన్ని మరియు సమస్యలను సమావేశము ఎజెండాలో అంశముగా చేర్చి అట్టి అంశాలపై చర్చించి సభ్యులందరి సమ్మతి తో నిర్ణయాలు తీసుకోవాలి
13. సంఘం పుస్తకాలను సంఘ ప్రతినిధుల దగ్గరనే ఉంచాలి
14. సంఘం సభ్యులకు ప్రభుత్వ- పథకాల గురించి అవగాహణ కల్పించాలి
15. సంఘంలో పెద్ద అప్పులను MCP ద్వారా మాత్రమే అప్పు మంజూరీ చేయాలి
16. సంఘ సభ్యులకు సామాజిక విషయాల పైన మరియు సమస్యలను ఎదుర్కోనుటకు వారికి అవగాహణ కల్పించాలి
17. సంఘ సభ్యులు సంఘానికి బకాయిదారులుగా ఉండరాదు
18. అప్పు తీసుకున్న సభ్యురాలు అప్పు తో ఎర్పరచుకున్న ఆస్తులపై మరియు బ్యాంకు అప్పుపై (Insurance) భీమా చేయించుకోవాలి
19. సంఘం లోని ఏ సభ్యురాలైన తన అవసారాలను తీర్చుకోవడానికి ఈ సంఘం నుండి మాత్రమే అప్పును తీసుకోవాలి
20. సంఘ సభ్యురాలు తమ పిల్లలను తప్పకుండా చదివించాలి
21. సంఘ సభ్యురాలు తమ పిల్లలకు బాల్య వివాహాలు చేయకూడదు
22. సంఘ సభ్యురాలు తమ కుటుంబాలలో మధ్యపానం, ధూమపానం మొ,, దురలవాట్లను నిషేధించాలి.

17. సంఘం సమావేశం యొక్క లాభాలు:-

1. పొదుపు చేయడం అలవాటు అవుతుంది
2. అవసరానికి అప్పులు దొరుకుతాయి
3. సభ్యుల మధ్య ఐకమత్యం,నమ్మకం, ప్రేమ, ధైర్యం మరియు తెలివితేటలు పెరుగుతాయి
4. సంఘం యొక్క ఆర్థిక లావాదేవీలు మరియు సభ్యుల యొక్క అప్పు వివరాలు సభ్యులందరికి తెలుస్తాయి
5. నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి
6. పుస్తక నిర్వహణ సక్రమంగా నిర్వహించబడుతుంది
7. సంఘం యొక్క సంఘ నిధి పెరుగుతుంది

8. సంఘ సభ్యుల యొక్క ఆర్థిక స్థితిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది
9. సంఘం సమావేశంలో విషయాలను చర్చించుటకు వీలవుతుంది
10. గ్రామస్థాయి సమస్యలను చర్చించి పరిష్కరించుకోవచ్చు

18.a.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం

తెలంగాణ ప్రభుత్వం 2024-25 వార్షిక బడ్జెట్‌లో మహిళా సాధికారికతకు అధిక ప్రాధాన్యత ఇచ్చింది. వారి కోసం బడ్జెట్‌లో వినూత్న పథకాలను ప్రభుత్వం ప్రతిపాదించింది. మహిళలను వ్యాపార, పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో 'ఇందిరా మహిళా శక్తి' పథకానికి రూపకల్పన చేసింది. ఈ పథకం ద్వారా 63 లక్షల మంది మహిళలకు లబ్ది చేకూరాలనేది ప్రభుత్వం లక్ష్యం. ఇందుకోసం స్త్రీనిధి ఏర్పాటు, బ్యాంకులతో అనుసంధానం సహా వివిధ మార్గాల ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేయనున్నారు. ఈ పథకం ద్వారా మహిళలకు ఆసక్తి ఉన్న రంగాల్లో వృత్తి, నైపుణ్య శిక్షణ ఇప్పించడంతో పాటు బ్రాండింగ్, మార్కెటింగ్‌లలో మెలకువలు నేర్పించేందుకు సౌకర్యాలను ప్రభుత్వం కల్పించనుంది. మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తల కోసం ఉమ్మడి ప్రాసెసింగ్ కేంద్రాలతో పాటు, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక చిన్న తరహా పారిశ్రామిక పార్కును ఏర్పాటు చేయనున్నారు. ఈ పథకం ద్వారా ప్రభుత్వం ఏటా 5,000 గ్రామీణ సంఘాలకు ప్రాంతీయ స్థాయి సమాఖ్యలకు లబ్ది చేకూరే విధంగా కార్యాచరణ చేపడుతుంది. వచ్చే ఐదేళ్లలో వీటిని 25,000 సంస్థలకు విస్తరింపచేయడానికి కృషి చేయనున్నారు.

దీంతో పాటు ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా రుణ బీమా పథకాన్ని ఈ ఏడాది మార్చి నుంచి ప్రభుత్వం ప్రారంభించింది. ఈ పథకం కింద సభ్యురాలు మరణించినప్పుడు ఆమె పేరున ఉన్న రుణాన్ని గరిష్టంగా రూ.2 లక్షల వరకు మాఫీ చేయనున్నారు. ఈ పథకం ద్వారా స్వయం సహాయక సంఘాల్లోని దాదాపు 63.86 లక్షల మంది సభ్యులకు జీవిత బీమా సౌకర్యం కల్పిస్తారు. స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులెవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే వారికి 10 లక్షల జీవిత బీమా వర్తింపజేస్తారు.

అలాగే, స్వయం సహాయక బృందాల ఉత్పత్తుల విక్రయానికి మాదాపూర్ లోని శిల్పారామం వద్ద డ్వాక్రా మహిళా బజార్‌ను ఏర్పాటు చేయనున్నారు. దీని ఏర్పాటుకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్ కు) కు 3.20 ఎకరాల భూమిని కేటాయించారు. దాంతో పాటుగా మహిళా స్వయం సహాయక సంఘాల ఏటా కనీసం 20 వేల కోట్లకు తగ్గకుండా వచ్చే ఐదేళ్లలో లక్ష కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందించాలని నిర్ణయించింది.

b.ఇందిరా మహిళా శక్తి భవనాలు

మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా, తెలంగాణ ప్రభుత్వం 22 జిల్లా సమాఖ్యలకు రూ.110 కోట్లతో 22 ఇందిరా మహిళా శక్తి భవనాలను నిర్మించాలని నిర్ణయించింది. 15,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ భవనాలను 2 అంతస్తులలో Smart, Proactive, Efficient and Effective Delivery (SPEED) ద్వారా పూర్తి చేయాలి. ఈ భవనం ZS సమావేశాలు, SHG ఉత్పత్తుల మార్కెటింగ్, శిక్షణా కేంద్రం, సాధారణ వర్క్ షెడ్, ప్రదర్శనల నిర్వహణ, SARAS మేళాలు మరియు ఇతర జీవనోపాధి/ఆర్థిక కార్యకలాపాల కోసం ఉపయోగించబడుతుంది. దీనికి సంబంధించి, తెలంగాణ ప్రభుత్వం 16 నవంబర్ 2024 GO.Rt.No.734 ని జారీ చేసింది. జిల్లా కలెక్టర్లు తమ జిల్లాలలోని జిల్లా సమాఖ్యలకు 1 ఎకరం కేటాయించారు. ప్రతి భవనానికి ప్రతిపాదించిన మొత్తం నిధులు రూ.5.00 కోట్లు, భవనాలకు పునాది 19 నవంబర్ 2024 వేయబడింది.

c.మహిళా సంఘ సభ్యులైన టైలర్స్ ద్వారా యూనిఫారమ్ కుట్టించడం

తెలంగాణ ప్రభుత్వం SGH మహిళా టైలర్లకు స్కూల్ యూనిఫాం కుట్టు కార్యకలాపాలను అప్పగించింది. ఈ కార్యక్రమం మహిళా స్వయం - సహాయ సంఘ (SHGs) సభ్యులకు నైపుణ్యాభివృద్ధి, పరికరాలు మరియు మార్కెట్ అనుసంధానాలను అందించడం ద్వారా వారికి స్థిరమైన ఆదాయాన్ని పెంచుకోవడానికి అవకాశం ఇస్తుంది.

సమర్థత మరియు స్థిరత్వాన్ని నిర్ధారించడానికి "హబ్ & స్పోక్" మోడల్ పరిచయం చేయబడింది. జిల్లా స్థాయిలో, జిల్లా సమాఖ్య కేంద్రాలు హబ్లుగా పనిచేశాయి, పాఠశాల విద్యా శాఖ నుండి పెద్దమొత్తంలో పొందిన వస్త్రాన్ని మండల కేంద్రాల వారిగా పంపారు. మండలాలలో కటింగ్ టేబుల్స్, కుట్టు మిషన్లు మరియు స్కూల్-నిర్దిష్ట యూనిఫాం కిట్లను సిద్ధం చేయడానికి ఇస్త్రీ సౌకర్యాలు ఉన్నాయి. మహిళా శక్తి కుట్టు సెంటర్లలో లేదా వారి ఇళ్లలో SHG మహిళా టైలర్లు యూనిఫాంలను కుట్టారు. పూర్తి చేసిన యూనిఫాంలను మండల విద్యాశాఖాధికారులకు అందించడానికి ముందు బటన్ కుట్టడం మరియు ఇస్త్రీ చేయడం వంటి తుది ప్రక్రియల కోసం హబ్ లను తిరిగి పంపించారు.

చరిత్రలో మొట్టమొదటిసారిగా, సుమారు 29 లక్షల యూనిఫాంలు కుట్టి ప్రభుత్వ పాఠశాలలు మరియు ఇతర సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని విద్యాసంస్థల విద్యార్థులకు పంపిణీ చేయబడ్డాయి. గత సంవత్సరాలలో వున్న రూ.50/- కుట్టు ఛార్జీలను రూ.75/-గా పెంచి నిర్ణయించారు.

d.ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటుకు చొరవ

మహిళా సంఘాల పారిశ్రామికవేత్తలకు మద్దతు ఇవ్వడానికి మరియు ప్రోత్సహించడానికి తెలంగాణ ప్రభుత్వం మహిళా శక్తి పాలసీ క్రింద శిల్పారామం, మాదాపూర్, హైదరాబాద్లో 106 షాపింగ్ కాంప్లెక్స్ను కేటాయించింది. వ్యూహాత్మకంగా ITహద్దు సమీపంలో ఉన్న ఈ కాంప్లెక్స్ గ్రామీణ ఉత్పత్తిదారులను పట్టణ మరియు అంతర్జాతీయ కస్టమర్లతో అనుసంధానించడం ద్వారా అద్భుతమైన మార్కెటింగ్ అవకాశాలను అందిస్తుంది.
శిల్పారామంలోని నైట్ బజార్లోని ఈ దుకాణాలను 9 కోట్ల వ్యయంతో పునర్నిర్మిస్తున్నారు మరియు వీటిని డిసెంబర్ 5, 2024న ప్రారంభిస్తారు.

అన్ని మహిళా సంఘాలకు సమానమైన ప్రాధాన్యతనిస్తూ ఉత్పత్తులను ప్రదర్శించడానికి మరియు పట్టణ వినియోగదారుల ప్రాధాన్యతలను బహిర్గతం చేయడానికి ఒక వేదికను అందించడానికి ఈ దుకాణాలను రొటేషన్ ప్రాతిపదికన కేటాయించబడతాయి. ఈ కాంప్లెక్స్లో హస్తకళలు మరియు చేనేతలను ప్రోత్సహించే ప్రభుత్వ సంస్థలు, ఫుడ్ కోర్ట్ మరియు స్టాల్స్ కూడా ఉంటాయి. పండుగలు మరియు మేళాలు వంటి క్రమమైన కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకుని విభిన్న ప్రేక్షకులను ఆకర్షిస్తాయి. ఈ చొరవ గ్రామీణ ఉత్పత్తిదారులు మరియు పట్టణ వినియోగదారుల మధ్య అంతరాన్ని తగ్గిస్తుంది, SHG మహిళలు తమ ఉత్పత్తులకు సరసమైన ధరలను పొందేందుకు వీలు కల్పిస్తుంది. గృహ ఆదాయాలను పెంపొందించడంతో పాటు, ఇది విశ్వాసం, వ్యవస్థాపక నైపుణ్యాలు మరియు ఆర్థిక పర్యావరణ వ్యవస్థలో మహిళల క్రియాశీల భాగస్వామ్యాన్ని పెంచుతుంది. అదనంగా, ఇది స్థానిక హస్తకళలు మరియు సంప్రదాయాలను సంరక్షించడంలో సహాయపడుతుంది. గ్రామీణ వర్గాలలో సానుకూల ప్రభావాన్ని సృష్టిస్తుంది.

e.ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు

గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లోని SHG మహిళలకు సాధికారత కల్పించడంలో సమాజ ఆధారిత క్యాంటీన్లను ఏర్పాటు చేయడానికి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఈ క్యాంటీన్లు పూర్తిగా మహిళల యాజమాన్యంలో ఉంటాయి మరియు నిర్వహించబడతాయి, ఇక్కడ వివిధ సంస్థలను సందర్శించే వారికి నాణ్యమైన, పరిశుభ్రమైన మరియు రుచికరమైన ఇంటి తరహా భోజనం అందించబడుతుంది. సచివాలయం, కలెక్టరేట్లు (IDOC), రిజిస్ట్రేషన్ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాలు, కోర్టులు, కళాశాలలు, ఆసుపత్రులు, దేవాలయాలు మరియు పర్యాటక ప్రదేశాలు, పారిశ్రామిక ఉద్యానవనాలు, మొదలైన ప్రదేశాలలో ఉంటాయి. SHG సభ్యులకు స్థానిక అభిరుచులు, ఆహార అవసరాలు మరియు ప్రాధాన్యతలపై లోతైన అవగాహనను ఇస్తుంది.

ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కాంప్లెక్స్లు మరియు టూరిస్ట్ హాట్స్పాట్లలో 36 ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లను SHG గ్రూపులు నిర్వహిస్తున్నాయి. ఏడాది చివరి నాటికి మొత్తం 150 క్యాంటీన్లను ప్రారంభించనున్నారు.

f.ఇందిర మహిళా శక్తి కార్యక్రమాలు

1. 5 సంllరాలలో లక్షకోట్ల రూపాయల బ్యాంకు లింకేజి
2. వడ్డీలేని రుణాలు
3. ఋణ బీమా పథకం
4. ప్రమాద బీమా పథకం
5. మహిళా శక్తి క్యాంటిన్స్
6. బడి పిల్లలకు యూనిఫాం తయారీ
7. పెరటికోళ్ళ పెంపకం
8. జిల్లా మహిళా శక్తి భవన నిర్మాణం

19.a.కుటుంబ జీవనోపాదుల ప్రణాళిక HLP (House hold livelihood plan)

1. పేద సంఘం అయి ఉండాలి
2. సంఘం వయసు కనీసం ఆరు నెలలు పూర్తి అయి ఉండాలి
3. పంచ సూత్రాలను పాటించాలి
4. గ్రామ సంఘం సభ్యత్వం పొంది ఉండాలి
5. సంఘంలో అన్ని రకాల పుస్తకాలు సక్రమంగా నిర్వహించాలి
6. సంఘం లోని కట్టుబాట్లను సక్రమంగా పాటించాలి
7. ప్రతి నెల బ్యాంకులో లావాదేవీలు జరపాలి
8. సంఘ సభ్యులు మూడు రోజుల సంఘస్థాయి శిక్షణ పొంది ఉండాలి
9. సభ్యులు సంఘంలో మరియు బ్యాంకులో బకాయి దారూలుగా ఉండకూడదు
10. సంఘం ప్రతినిధులు ప్రతినెల గ్రామ సంఘం సమావేశం లోన మాస నివేదికతో హాజరుకావలెను సంఘము లో అన్ని రకాల ఆర్థిక లావాదేవీలు సంఘం సమావేశం లోనే జరగాలి.

b.వడ్డీ లేని రుణాలు

1. వడ్డీ లేని రుణం పొందాలంటే ఆ సంఘం తీసుకున్న అప్పు నూటికి 3% తగ్గకుండా వాయిదాల ప్రకారం ప్రతినెలా చెల్లించాలి
2. (ఉదాహరణకు లక్షకు మూడు వేలు తగ్గకుండా చెల్లించాలి)
3. ఐదు లక్షల వరకే వడ్డీ లేని రుణం వర్తిస్తుంది
4. క్రమం తప్పకుండా వాయిదాలు చెల్లించిన సంఘాలకు మాత్రమే వడ్డీ లేని రుణం వర్తిస్తుంది. ప్రతినెల వాయిదాలు అప్పు పొందిన తేదీలోపు అప్పు కిస్తి చెల్లించాలి

SERP, Telangana దీన్ దయాల్ అంత్యోదయ యోజన – NRLM (DAY -NRLM) SHG బ్యాంకు లింకేజి - (HLP)

జిల్లా :	మండలం :	గ్రామం :
సంఘం :	సంఘం బ్యాంకు అకౌంట్ నెం :	VO :
బ్యాంకు :	బ్రాంచ్ :	SHG కార్పస్ రూ.
తేదీ :	SHG NRLM కోడ్ :	

క్ర.సం	సభ్యురాలి పేరు	భర్త/తండ్రి పేరు	సామజిక వర్గం	జీవనోపాది రకం (అప్పు అవసరం)	కావలసిన పెట్టుబడి	సభ్యుల యొక్క వాటా	సంఘం నుండి కావలసిన అప్పు	బ్యాంకు అకౌంట్ నెం	IFSC కోడ్	సభ్యురాలి సంతకం

మేము మా సంఘం యొక్క బ్యాంకు పొదుపు ఖాతా నుండి సంఘ సభ్యురాలి వ్యక్తిగత బ్యాంకు పొదుపు ఖాతా కు నేరుగా రుణ మొత్తాన్ని క్రెడిట్ చేయడానికి బ్యాంక్ మేనేజర్ గారికి అధికారం ఇస్తున్నాము.

I. బ్యాంకు పొదుపు ఖాతా నిల్వ :
II. సభ్యుల పైన బ్యాంకు అప్పు నిల్వ :
III. సభ్యుల పైన స్త్రీనిది అప్పు నిల్వ :
IV. సభ్యుల పైన VO అప్పు నిల్వ :
V. బ్యాంకు FD లు :
VI. వాటా ధనం :
VII. అంతర్గత అప్పు :

1. మొత్తం

I. సభ్యుల పొదుపు మొత్తం :
II. బ్యాంకు CCL అప్పు నిల్వ :
III. స్త్రీనిధి అప్పు నిల్వ :
IV. VO అప్పు నిల్వ :

2. మొత్తం

మొత్తం మిగులు (మొత్తం 1- మొత్తం 2):

SHG స్టాంప్ **VO స్టాంప్**

20.ఆరోగ్యమే-మహాభాగ్యము (FNHW)

a.ఉపోద్ఘాతము

ఆర్ధికాభివృద్ధి సాధించాలంటే పేదరిక విషవలయాన్ని చెధించాలి. పేదరిక విషవలయాన్ని చేదించాలి అంటే అనారోగ్యాన్ని అధికమించాలి. పేదలు, నిరుపేదలు, అట్టడుగు వర్గాలు మెరుగైన ఆరోగ్యవంతమైన జీవనం కొనసాగించటానికి, పౌష్టికాహారం, విద్య, నీరు మరియు పారిశుద్ధ్యం అనే అంశాలు ప్రభావితం చేస్తాయి. పేద మహిళకు/ పేద కుటుంబాలు వారి ఆరోగ్యకరమైన శరీరమే వారి ఆస్థి. కాబట్టి వారి జీవన స్థితి గతులు ఆరోగ్యం పై ఆధారపడి ఉంటుంది. పేద కుటుంబాలు అనారోగ్యానికి/ ప్రమాదాలకు గురి అయినపుడు వారు మరింత పేదరిక విషయవలయంలోకి నేట్టిపేయబడడమే కాక మోయలేని ఆర్ధిక భారానికి గురౌతారు.

పేదరికానికి అనారోగ్యానికి గల సంబంధం



వివరణ:

- పేదలు కాబట్టి సరియైన పౌష్టికాహారం తీసుకోలేరు
- సరియైన పౌష్టికాహారం తీసుకోలేరు కాబట్టి అనారోగ్యం వస్తుంది
- అనారోగ్యం వస్తుంది కాబట్టి పని చేయలేరు మరియు అనారోగ్యానికి ఖర్చు అవుతుంది.
- పని చేయలేరు అదే విధంగా అనారోగ్యానికి ఖర్చు అవుతుంది కాబట్టి ఆదాయం తగ్గుతుంది
- ఆదాయం తగ్గుతుంది కాబట్టి పేదలు మరీ పేదలుగా అవుతారు.

గత 20 సంవత్సారాల పేదరిక నిర్మూలనా సంస్థ ద్వారా పేద కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడడంలో సంఘాల ద్వారా కుటుంబాల ఆదాయం పెంచడంలో, పేదరిక నిర్మూలనలో ప్రముఖ పాత్ర పోషించి విజయం సాధించింది. పేద కుటుంబాల ఆదాయం పెరిగినప్పటికీ అట్టడుగు వర్గాలైన షెడ్యుల్ కులములు, తెగలు, మహిళా ఆదారిత కుటుంబాలు మరియు వికలాంగుల కుటుంబాలలో మానవాభివృద్ధి సూచికలకు దూరంగానే ఉన్నాయి. పెరిగిన ఆదాయాలతో పాటు ఖర్చుకూడా పెరిగింది.అదికూడా అనారోగ్యముపై మరీ ముఖ్యంగా సమాజంలో ఇంకా కొనసాగుతున్న సామాజిక-సాంస్కృతిక పరమైన దురాగతాల నుండి పేద కుటుంబాలను శాశ్వతంగా దూరం చేయాలని పేదరిక నిర్మూలనా సంస్థ లక్ష్యాన్ని నిర్దేశించుకున్నది.

సంఘు సభ్యులలో ఆరోగ్యం, పౌష్టికాహారం, అనే అంశాలపై అవగాహన కల్పించడానికి సంఘాలు, గ్రామ సంఘాల వేదికగా పేదరిక నిర్మూలనతో పాటు ఆరోగ్యవంతమైన కుటుంబాలుగా తీర్చిదిద్దుటకు పెట్టుకున్న లక్ష్యాలను సాధించడం ఈ శిక్షణల ముఖ్య ఉద్దేశ్యం. ప్రస్తుతం అమలులో ఉన్న నెలవారీ సమావేశాలతో పాటు అదనంగా ప్రతి నెల విధిగా స్వయం సహాయక సంఘాలు రెండవ సమావేశాన్ని కేవలం మానవాభివృద్ధి అంశాలైన ఆరోగ్యం, పౌష్టికాహారం, పారిశుద్ధ్యం, వ్యక్తిగత పరిశుభ్రత మరియు విద్య విషయాలపై చర్చించాలి. సంఘాలను పూర్తి భాగస్వామ్యం ద్వారా ప్రభుత్వ పధకాలను వినియోగించుకుంటూ, ఆరు నుండి పది నెలల కాలంలో మంచి ఆహారపు అలవాట్లను పాటిస్తూ, తద్వారా సమాజంలో ఒక గొప్ప మార్పు తేవడం జరుగుతుంది.

1.ప్రశ్న: గర్భవతి/బాలింతగా ఉన్నప్పుడు ఎలాంటి ఆహారపదార్థాలు తీసుకోవాలి?ఎన్ని సార్లు తీసుకోవాలి? ప్రభుత్వము నుండి వారికి లభించే సేవలేంటి?

జవాబు : గర్భవతి అందుబాటులో ఉన్న ఆహార పదార్థాలు అనగా తాజా పండ్లు, ఆకు కూరలు, చపాతీ/రొట్టె, పప్పులు, అన్నం, పాలు, బెల్లం, పల్లీలు మొదలగునవి. ఒకవేళ ఆమె మాంసాహారి అయితే మాంసము, చేపలు మరియు గుడ్లు తీసుకోవలెను.

1. గర్భం దాల్చింది మొదలు తను తీసుకునే సాధారణ ఆహారానికి అదనంగా ¼వ వంతు ఎక్కువ ఆహారాన్ని ఎక్కువ సార్లు తీసుకోవాలి.
2. గ్రామాలలో ఉన్న అంగన్ వాడి కేంద్రాలలో ఆరోగ్యలక్ష్మి పథకము ద్వారా ఇస్తున్న అదనపు ఆహారాన్ని తీసుకోవాలి.
3. పగటి వేళలో 2 గంటలు, రాత్రి వేళలో 8 గంటలు విశ్రాంతి తీసుకోవాలి.

2.ప్రశ్న: ఆసుపత్రిలో ప్రసవం వల్ల లాభాలు ఏమిటి?

జవాబు : 24 గంటలు డాక్టర్ మరియు నర్సులు అందుబాటులో ఉంటారు. అత్యవసర పరిస్థితులకు తగ్గట్టుగా అన్ని రకాల మందులు సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి.

ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు కావడము వల్ల BPL ఆడపిల్ల పుడితే రూ. 13,000/-మగపిల్లాడు పుడితే రూ.12,000/- మొదటి రెండు కాన్పులకు ఇస్తారు.

JSSK (జనని శిశు సురక్ష కార్యక్రమము)ద్వారా తల్లిబిడ్డలకు అవసరమైన పరిక్షలు మందులు బోజనము రవాణ మరియు అవసరమైతే రక్తము సమకూర్చడము జరుగుతుంది.

KCR కిట్ ద్వారా సబ్బులు,నూనె,నాప్కిన్స్,దోమతెర,టవల్స్,ఆటవస్తువులు మొదలగు 16 వస్తువులు కలిగిన కిట్ ఇస్తారు.

3.ప్రశ్న: పిల్లలకు టీకాలు వేయించడం వల్ల లాభాలు ఏమిటి?

జవాబు: **పిల్లలకు టీకాలు వేయించడం వలన 6 రకాల ప్రాణాంతక వ్యాదుల నుండి కాపాడవచ్చు.**

1. ధనుర్వాతం
2. పోలియో
3. డిఫ్తీరియా
4. కోరింత దగ్గు
5. తట్టు
6. క్షయ

4.ప్రశ్న : పిల్లలకు ఏ వయస్సులో తల్లి పాలతో పాటు అదనపు ఆహారం ఇవ్వాలి ? పిల్లల ఆహారం ఏమిటి ? అదనపు ఆహారం వలన లాభాలు ఏమిటి ?

జవాబు: ఆరు నెలల తర్వాత పిల్లలకు తల్లి పాలతో పాటు అనుబంధ ఆహారం తినిపించాలి

- మొదటగా ఒక వారం రోజులు రుచులు అలవాటు చేయడానికి ద్రవరూపంలోని పదార్ధాలు ఇవ్వాలి. (ఉదా: పప్పు ఉడికించిన నీరు, ఆకుకూరలు ఉడికించిన నీరు, అన్నం ఉడుకుతున్నప్పుడు తీసిన తేట, ఉడికించిన సగ్గు బియ్యం మొదలగునవి). పైన తెలిపిన పదార్ధాలకు బెల్లం కలిపి తినిపించవచ్చు.
- తరువాత 2 వారాలు గుజ్జు రూపంలో ఉన్న పదార్ధాలు ఇవ్వాలి. (ఉదా: అరటి పండును ఒక టీ స్పూన్ తో లోపల ఉన్న నల్లని విత్తనాలు రాకుండా పైన పొరను తీసి ఒక శుభ్రమైన పాత్రలో వేసి మెత్తగా పిసికి తినిపించాలి. అలాగే ఉడికించిన ఆలుగడ్డ (బంగాళాదుంప) ఉడికించిన గ్రుడ్డు, క్యారట్, చిలగడ దుంప మొదలగునవి.
- మూడు వారాల తర్వాత మూడు రకాల ఆహార పదార్ధాలు ఉండే విధంగా (శక్తినిచ్చే పదార్ధాలు, పుష్టినిచ్చే పదార్ధాలు మరియు రక్షణ నిచ్చే పదార్ధాలు) ప్రతి రోజు ఆహారంలో ఉండే విధంగా చూసుకోవాలి.
- పిల్లలకు తినిపించే ప్రతిసారి ఆహారంలో ఒక స్పూన్ నెయ్యి లేదా నూనె కలిపి తినిపించాలి. ఇది పిల్లల ఎదుగుదలకు ఉపయోగపడుతుంది.

5.ప్రశ్న : చేతులు ఎప్పుడెప్పుడు కడుక్కోవాలి? ఎలాకడుక్కోవాలి? ఎందుకు కడుక్కోవాలి?

జవాబు : 1. ఆహారం వండే ముందు,కూరగాయలు కోసే ముందు, తినే ముందు, పిల్లలకు ఆహారం తినిపించే ముందు మరియు మల విసర్జన తరువాత చేతులను సబ్బుతో తప్పనిసరిగా కడుక్కోవాలి.

2. ఆరు పద్ధతులలో చేతులు కడుక్కోవాలి.

3. చేతులలో కంటికి కనపడకుండా దాగి ఉన్న బ్యాక్టీరియా కడుపులోకి వెళ్లి జబ్బులు రాకుండా ఉండేందుకు



6.ప్రశ్న : ఇల్లు మరియు ఇంటి యొక్క పరిసరాలు ఎందుకు పరిశుభ్రంగా ఉంచుకోవాలి? పరిశుభ్రంగా ఉండడం వలన మనకు మన పిల్లలకు ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయి ?

జవాబు: ఇంటి చుట్టుపక్కల చెత్త, చెదారం, మురికి నీరు లేకుండా చూడాలి. ఎందుకంటే వీటి వలన రోగాలు/జబ్బులు వచ్చే ప్రమాదం ఉన్నది. గుంతలల్లోని నీరు , చెత్త చెదారం నివారించాకపోవడం వలన రోగాలను కలిగించే బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. చిన్న పిల్లలను అంటువ్యాధుల నుండి కాపాడవచ్చు.

7.ప్రశ్న : ప్రతి ఒక్కరు మరుగుదొడ్డినే ఎందుకు ఉపయోగించాలి? మన ఆరోగ్యం పై దాని యొక్క ప్రభావం ఏమిటి?

జవాబు: బహిరంగ మల విసర్జన వలన వాతావరణ కాలుష్యం ఏర్పడి అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. పొలాల్లో, పొదలలో, అడవిలో, నీళ్లున్న ప్రదేశాలలో చెరువులు, గుంతలు మొదలగు ప్రదేశాల్లో మలవిసర్జన చేసినట్లయితే వర్షం వచ్చినపుడు వరదలు వచ్చి చెరువులు, బావులు, నదుల నీటితో కలిసి నీటిని కలుషితం చేస్తాయి.

కలుషితమైన నీరు త్రాగడము వలన అనారోగ్యాలు సంబవిస్తాయి.

8.ప్రశ్న : అందరికి చదువు అవసరమా? ఆడపిల్లలు ఏ వయస్సు వరకు చదువుకోవచ్చు? ఆడ పిల్లలు చదువుకోవడానికి మన గ్రామాలలో ఎలాంటి అవకాశాలు ఉన్నాయి?

జవాబు: రాయడం, చదవడం నేర్చుకోవడానికి ఎలాంటి వయో పరిమితి లేదు. కనీస విద్య అనేది అందరికి అవసరం. బయటికి వెళ్ళి ఏదైనా పని చేసినా, వ్యాపారం చేసినా, వస్తువులు కొన్నా, అమ్మినా ఎంతో కొంత విద్య అవసరం. విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రతి ఒక్క ఆడ లేదా మగ పిల్లలు కనీసం 10 సంవత్సరాలు తప్పని సరిగా చదువుకోవాలి (10th క్లాసు). కళాశాల విద్య, ఆ పై చదువులు అనేవి కుల, మత, వర్గ, లింగ వివక్షత లేకుండా వారి యొక్క ఆసక్తి, ఇష్టం మేరకు చదువుకోవచ్చు.

1. మా యొక్క ఆదాయాన్ని ఎక్కువ మొత్తాన్ని అనారోగ్య పరమైన ఖర్చులకు వినియోగించాల్సి వస్తుంది. తీవ్రమైన వ్యాధులు/జబ్బులు లేదా భయంకరమైన పరిస్థితులలో ఖర్చు అధికంగా పెట్టాల్సి వస్తుంది. కావున పొదుపులను, ఆదాయాలను పెంచుకొని పౌష్టికాహారం తిని ఆరోగ్యాన్ని కాపాడుకుంటాం. మా ఇంటి యొక్క పరిసరాలను పరిశుభ్రంగా పెట్టుకుంటాము.
2. కొంచెం శ్రద్ధ పెట్టడం వలన అనారోగ్య పరిస్థితులను దూరం చేసుకుంటాము. ఉదా: మా పిల్లలకు పౌష్టికాహారం ఇవ్వడం విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటాము. అదే విధంగా నేను గాని మా ఇంట్లో వాళ్ళు గాని తరచుగా అనారోగ్యాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటాము. ఒక వేళ మహిళ విద్యావంతురాలు అయినట్లయితే ఆ ఇంట్లో వారు అనారోగ్యాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకొని, ఆరోగ్య పరమైన ఖర్చులను తగ్గించి, ఆదాయాన్ని పెంచడానికి తోడ్పడుతుంది.

3. సంఘాలు/గ్రామసంఘాలు ఆశా కార్యకర్త, అంగన్ వాడి టీచర్ , గ్రామంలో పని చేసే ఇతర సిబ్బందితో కలిసి పని చేసినట్లయితే ప్రభుత్వ పథకాలు వాటి సేవల గురించిన అవగాహన వలన అందరికి ఆరోగ్యం, పౌష్టికాహారం, పారిశుద్ధ్యం మరియు విద్య విషయాలలో గ్రామంలో ఉన్న పరిస్థితులను మెరుగుపరచవచ్చు

21. జెండర్

వివక్షత - రకాలు :

మనం నిత్య సమాజంలో చాలా రకాల వివక్షలు చూస్తూ ఉంటాం. ఇవి ప్రాంతాలవారీగా వివక్ష తీవ్రతలో తేడా ఉన్నప్పటికీ వివక్షలు కొనసాగుతూనే ఉన్నాయి.

లింగ వివక్ష　　　　కుల వివక్ష　　　　మత వివక్ష

లింగ వివక్ష :

లింగం అంటే ఇంగ్లీషులో జండర్ అంటారు. మనం జండర్ అంటే లింగ వివక్షతను పర్యాయ పదంగా వాడుతుంటాం. కాని జండర్ అంటే స్త్రీ పురుషులకు సంబంధించిన లక్షణము, ప్రవర్తనా పద్ధతులు మరియు వారి పాత్రలను సూచిస్తుంది. ఒక ఫ్రెంచ్ రచయిత చెప్పినట్టు ఒక దేశ పరిస్థితిని, అభివృద్ధిని సమీక్షించాలంటే ఆ దేశంలోని స్త్రీ పరిస్థితిని సమీక్షించాలి. ఈ లింగ వివక్ష అనేది నేటి సమాజంలో ఒక ప్రధాన సమస్య ఇది అనాది కాలం నుండి కొనసాగున్న దురాచారం. 2011 భారతదేశ జనాభా లెక్కల ప్రకారం స్త్రీల జనాభా ప్రతి వేయి మంది పురుషులకు 942. ఇది కొన్ని రాష్ట్రాలలో 750గా ఉన్నది. దీనికి చాలా సంవత్సరాలుగా మనం మహిళా సంతానం పట్ల అనుసరిస్తున్న వైఖరే కారణం.

సెక్స్ జెండర్ :

సెక్స్ అనేది శారీరకం జెండర్ అనేది సామాజికం. ప్రతి ఒక్కరూ ఆడా, మగ అనే తేడాలతో పుడతారు. వారి జననాంగాలను బట్టి వారు అడ- మగగా నిర్ణయిస్తారు. దాంతో వారికి భిన్నమైన పాత్రలు, బాధ్యతలు, లక్షణాలు ఆపాదిస్తుంది. సెక్స్, జెండర్ పదాలలో ముఖ్యమైన తేడాలలో క్రింది విధంగా ఉంటాయి.

సెక్స్	జెండర్
• ఆ సెక్స్ ప్రకృతి సిద్ధమైంది • సెక్స్ శారీరక పరమైంది. ఇది జననాంగాలలో తేడాలను, దాని ఆధారంగా పునరుత్పత్తి ధర్మాలలో తేడాలను సూచిస్తుంది • సెక్స్ మార్పు లేనిది. అది అన్ని చోట్లా ఒకే రకంగా ఉంటుంది • సెక్స్ ని మార్చలేం.	• జెండర్, సామాజిక, సాంస్కృతికపరమైంది. దీనిని సమాజం సృష్టించింది. • జెండర్ సామాజిక, సాంస్కృతికపరమైంది. అది స్త్రీత్వానికి, పురుషత్వానికి సంబంధించిన లక్షణాలు, ప్రవర్తనా పద్ధతులు, పాత్రలు, బాధ్యతలు వంటి వాటిని సూచిస్తుంది. • జెండర్ మారుతుంటుంది. అది కాలాన్ని బట్టి, సంస్కృతి ని బట్టి, కుటుంబాన్ని బట్టి కూడా మారుతుంటుంది. • జెండర్ ని మార్చవచ్చు

లింగ వివక్షత - కారణాలు :

1. పితృస్వామ్య వ్యవస్థ
2. కుటుంబ వ్యవస్థ
3. సామాజిక, సాంస్కృతిక వ్యవస్థ
4. కట్టుబాట్లు
5. అధికార పంపిణీ
6. సామజిక సంస్థలు
7. ఆచారాలు
8. సాంప్రదాయాలు
9. మతం
10. కులం
11. వర్గం
12. విలువలు

కుల వివక్ష :

ప్రస్తుతం భారతదేశంలో సుమారు మూడు వేలకు పైగా ఉప కులాలు ఉన్నాయి. పూర్వం ప్రజలను వారు వంశపారంపర్యంగా చేస్తున్న వృత్తుల ఆధారంగా 1. బ్రాహ్మణులు (మతాధికారులు), 2, క్షత్రియులు (యుద్ధనైపుణ్యం కలవారు), 3, వైశ్యులు (వర్తకులు), 4, శూద్రులు (చేతి వృత్తుల వారు) గా విభజించడం జరిగింది. మొదట కులాల మధ్యన విభజన అనేది చాలా సున్నితంగా ఉండేది. కానీ కాలక్రమంలో కుల సంకరం అనేది చాలా కఠినంగా మారిపోయింది. వృత్తుల ఆధారంగా ఏర్పడిన కుల విభజన తరువాత కాలంలో సమాజం కులాల వారీగా చీలి పోయింది. శూద్రులను సమాజంలో అంటరాని వారిగానూ నిమ్నులుగాను తక్కువ కులంవారిగాను పరిగణించడం జరుగుతోంది. కులవివక్ష ఈనాడు సమాజంను పట్టి పీడిస్తున్న సమస్య. దీన్ని రూపుమాపడానికి చాలా మంది చాలా ప్రయత్నాలు చేశారు. అయినా దీనిని పూర్తిగా రూపుమాపడం జరగలేదు.

మత వివక్ష:

మతాలవారీగా కూడా వివక్ష కొనసాగుతున్నది. ఇతర మతాల వారిని తక్కువగా చూడటం జరుగుతున్నది. ఒక మతం వారు వారి మత ప్రచారంలో భాగంగా ఇతర మతాలని, ఇతర మతస్తులని హేళన చేయడం వారి మత విధానాలను కించపరిచే విధంగా మాట్లాడటం చూస్తూనే ఉంటాం. వారి ఆలయాలలోకి ఇతరుల ప్రవేశంను వ్యతిరేకిస్తుంటారు.

ఉదా : హిందూ మత విధానాలను, పద్ధతులను ఇతర మతస్తులు విమర్శించడం జరుగుతుంటుంది. అమృత్సర్లోని స్వర్ణ దేవాలయంలోకి ఇతర మతస్తుల ప్రవేశం నిషిద్ధం. ప్రారంభంలో ఇది చాలా సున్నితంగా ఉన్నప్పటికీ కాలక్రమంలో ఇది చాలా కఠినంగా మారింది. ఇది సమాజంలో చాలా విపరీతధోరణులకు అవకాశం కల్పిస్తున్నది.

మహిళలపై హింస వివిధ చట్టాలు

భారతదేశం విభిన్న సంస్కృతులతో, వివిధ జాతి మతాలతో ముడిపడి వున్నది. ఏ జాతి, ఏ మతం తీసుకున్నా సాంప్రదాయం పేరుతోనో, ఆచారం పేరుతోనో మహిళలను వివక్షతకు, హింసకు గురి చేస్తున్నారు. వివక్షతను, హింసను నియంత్రణ చేయడానికి భారత రాజ్యాంగం మహిళల కోసం కొన్ని ప్రత్యేకమైన చట్టాలను రూపొందించడం జరిగింది. అవి:

- వరకట్న నిషేధ చట్టం - 1961
- గర్భస్రావ చట్టం- 1971
- స్త్రీల అశ్లీల చిత్రీకరణ నిషేధ చట్టం- 1986
- వ్యభిచార నిరోధక చట్టం - 1986
- దేవదాశి / జోగినీ వ్యతిరేక చట్టం - 1988
- లైంగిక వేధింపు నిరోధక చట్టం
- ర్యాగింగ్ నిరోధక చట్టం
- పనిచేసే చోట లైంగిక వేధింపు నిరోధం
- లింగ నిర్ధారణ పరీక్షల నియంత్రణ, నివారణ చట్టం 1994
- గృహహింస నిరోధక చట్టం - 2005
- బాల్యవివాహాల నిరోధక చట్టం - 2006
- నిర్భయ చట్టం - 2013

ఈ చర్యలపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి, ప్రజలలో అవగాహన ఉన్నపుడు మహిళల వివక్షత హింసను రూపుమాపవచ్చు.

22.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే స్వయం సహాయక సంఘ సభ్యులకు "లోన్ భీమా" మరియు "ప్రమాధ భీమా" పథకాల అమలు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తేదీ 14.03.2024 రోజు నుండి రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘ సభ్యులందరికీ వర్తించే విధంగా 'లోన్ భీమా" మరియు "ప్రమాద భీమా" పథకాలను స్త్రీనిధి ద్వారా అమలు పరుచుటకు జి.వో నెంబర్ 217 మరియు 218 లను విడుదల చేయడం జరిగినది.

a. లోన్ భీమా:

స్వయం సహాయక సంఘము నుండి, సంఘానికి బ్యాంక్ ఇచ్చిన అప్పు పొంది ఉన్న సభ్యులు, ఏ కారణం చేతనైనా తేదీ 14.03.2024 తర్వాత మరణించినట్లయితే, మరణించిన తేదీ నాటికి మరణించిన సభ్యుల పేరు పైన ఉన్న బ్యాంక్ అప్పు నిల్వ గరిష్టంగా రూ.2 లక్షల వరకు "లోని భీమా' పథకము ద్వారా సంబంధిత సంఘానికి రాష్ట్ర ప్రభుత్వం స్త్రీనిధి ద్వారా చెల్లిస్తుంది. మరణించిన సంఘ సభ్యురాలి కుటుంబ సభ్యుల పైన కానీ అదే సంఘంలోని ఇతర సభ్యుల పైన కానీ అప్పు తిరిగి చెల్లించే భారం పడకుండా చూడడం, సభ్యుల ఆకాల మరణం వల్ల సంఘాలు అప్పు భారంతో విచ్ఛిన్నం కాకుండా ఉంచడం మరియు వారి కుటుంబాలకు సామాజిక భద్రత కల్పించడమే ఈ పథకము యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

తేదీ: 14-03-2024 నాటికి 18 నుండి 60 సంవత్సరాల లోపు వయస్సు ఉండి బ్యాంక్ లింకేజీ ద్వారా స్వయం సహాయక సంఘం నుండి అప్పు పొందిన సభ్యులందరికీ ఈ పథకం వర్తిస్తుంది. అప్పు నిల్వ నిర్ధారించుట కొరకు సంబంధిత స్వయం సహాయక సంఘాల పుస్తకాలను మరియు సంబందిత బ్యాంక్ ఖాతాను ప్రమాణీకముగా తీసుకోవడం జరుగుతుంది.

b. ప్రమాద భీమా:

స్వయం సహాయక సంఘాల లోని సభ్యులు ప్రమాదవశాత్తు మరణించినట్లయితే వారి కుటుంబ సభ్యులకు రూ. 10 లక్షలు లేదా శాశ్వత పాక్షిక అంగవైకల్యం కలిగితే రూ.5 లక్షలు పూర్తిగా అంగవైకల్యం కలిగితే రూ. 10 లక్షల లబ్ది మొత్తాన్ని అందించి వారి కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా చూడడం తద్వారా స్వయం సహాయక సంఘాలలోని సభ్యుల కుటుంబాలకు సామాజిక భద్రత కల్పించడమే ఈ పథకము యొక్క ముఖ్య ఉద్దేశ్యం!

తేదీ:14-03-2024 నాటికి 18 నుండి 60 సంవత్సరాల లోపు వయస్సు ఉండే స్వయం సహాయక సంఘంలోని సభ్యులందరికి ఈ పథకం వర్తిస్తుంది.

c.క్లెయిమ్ లు నమోదు (రిజిస్ట్రేషన్) చేయు విదానం:

1. పైన తెలిపిన విధంగా అర్హత కలిగి ఉండి స్వయం సహాయక సభ్యులు మరణిస్తే అట్టి సమాచారాన్ని "మన స్త్రీనిధి" యాప్ ద్వారా సంబంధిత సంఘ లీడర్లు సంఘ స్థాయిలోనే నమోదు చేయవచ్చును (లేదా)
2. గ్రామ సంఘ/ స్లమ్ సమాఖ్య స్థాయిలో కూడా మరణించిన సభ్యురాలి సమాచారాన్నివారి వద్ద ఉన్న టాబ్లెట్ పి.సి ల ద్వారా కూడా నమోదు చేయవచ్చును (లేదా)
3. ఏదైనా కారణము చేత గ్రామ సంఘ/స్లమ్ సమాఖ్య స్థాయిలో క్లెయిమ్ ల నమోదులో ఇబ్బందులు ఎదురయినట్లైతే, సంబంధిత సి. సి. / ఏ. పి. ఏం ల ద్వారా స్త్రీనిధి వెబ్ పోర్టల్ నందు క్లెయిమ్ నమోదు చేయవచ్చును.

d.గ్రామ/స్లమ్ సమాఖ్య మరియు వారి సిబ్బంది పాత్ర:

1. సభ్యురాలు మరణించిన రోజున కానీ లేదా మరుసటి రోజున కానీ సంబంధిత క్లెయిమ్ నమోదు అయ్యేట్లు చూడవలెను.
2. మరణ ధృవీకరణ పత్రం/ ఎఫ్.ఐ.ఆర్ కాపీ / పోస్ట్మార్టం రిపోర్టు కాపీ, వైద్య నివేదిక, సంఘం యొక్క బ్యాంక్ పొదుపు ఖాతా స్టేట్మెంట్, అప్పు ఖాతా స్టేట్మెంట్ సంబంధిత అధికారుల నుండి పొంది సంఘం మరియు గ్రామా/ స్లమ్ సమాఖ్యల తీర్మాణము మొదలైన వాటితో పాటు అప్లోడ్ అయ్యే విధంగా చూడవలెను.

3. VOA, CC లేదా APM సమక్షంలో సంఘ సమావేశాన్ని నిర్వహించేలా మరియు సభ్యురాలి మరణ వివరాలను మినిట్స్ పుస్తకములో స్త్రీనిధి నిర్దేశించిన విధంగా నమోదు చేసే విధంగా చూడవలెను. అన్ని పత్రాలను వారు పరిశీలించే విధంగా మరియు వాస్తవాలు పరిశీలించినట్లుగా వారి సంతకాలు సంఘ పుస్తకాలలో మరియు తీర్మాణంలో ఉండే విధంగా చూడవలెను.
4. సంఘ సమావేశం జరిగిన వెంటనే గ్రామ/ స్లమ్ సమాఖ్య సమావేశం నిర్వహించేలా చూసుకోని మరియు మరణానికి సంబంధించిన వివరాలను గ్రామ సంఘం/ స్లమ్ సమాఖ్య పుస్తకాలలో నమోదు చేయవలెను. సంఘం నుండి అందిన పత్రాలన్నింటిని పరిశీలించి, స్త్రీనిధికి అవసరమైన తీర్మానాన్ని చేయవలెను మరియు VOA, CC లేదా APM తీర్మాణంలో ఉన్న అన్ని విషయాలు పరిశీలించి సంతకాలు చేయాలి.

e.ఒరిజినల్ పత్రాల నిర్వహణ:

గ్రామ/స్లమ్ సమాఖ్యలు, స్త్రీనిధి కి సమర్పించిన క్లెయిమ్ లకు సంబంధించిన ఒరిజినల్ పత్రాలన్నింటిని సురక్షితంగా భద్రపరచవలెను మరియు ప్రభుత్వం/ స్త్రీనిధి/ సెర్ప్ పరిశీలన కొరకు అవసరమైనప్పుడు అందించవలెను.

23.గ్రామ సంఘం అంటే ఏమిటి ?

గ్రామంలో ఉన్నటువంటి పేద నిరుపేద సంఘాలన్నీ కలిసి ఐక్యమత్యంగా ఏర్పడి చిన్న సంఘాల బలోపేతానికి సమిష్టిగా కృషి చేస్తూ తమకు తాము ఏర్పరచుకునే సంస్థను గ్రామ సంఘం అంటారు

గ్రామసంఘం ఎందుకు/లాబాలు

1. గ్రామ సంఘం గ్రామంలోని పేద, నిరుపేద, అనిచివేయబడిన మహిళలకు గుర్తింపు తీసుకరావడానికి.
2. గ్రామములో మిగిలి పోయిన నిరుపేద, పేద మహిళలను సంఘంలో చేర్పించుట కోరకు
3. గ్రామములో దివ్యాంగులను సంఘాలుగా ఏర్పటు చేసి వారిని బలోపేతం చేయటకు మరియు ఆగి పోయిన సంఘాలను పూన:రుద్దదించడానికి
4. మహిళలను ఐక్యమత్య పరిచి వారి నైపుణ్యాలను గుర్తించి వారికి జీవనోపాదులు కల్పించడానికి
5. గ్రామసంఘం మహిళల సమస్యలను పరిష్కరించడానికి ఒక వేదిక లాగా ఉపయోగపడుతుంది.
6. సంఘాల యొక్క సామాజిక మరియు ఆర్థిక సమస్యలను పరిష్కరించి వాటి మీద ప్రణాళిక తయారు చేయడం కోసం
7. సంఘాలను నిరంతరం మార్గదర్శనం చేయడానికి.
8. సంఘాల పనితీరును ప్రతి సమీక్ష చేసి గ్రేడింగ్ ఇచ్చుటకు మరియు ఆడిట్ చేయటకు
9. ప్రభుత్వ పతకాలను చిన్న సంఘాల మహిళలకు అందించేందుకు
10. సంఘాలను ఆర్థిక సంస్థలతో అనుసందానం చేయుటకు మరియు ఆర్థిక చేకూర్పు ప్రణాళిక చేయుటకు
11. గ్రామంలో అనిచివేయబడిన మహళలకు హక్కును మరియు అధికారాన్ని అందించుట కొరకు

12. సంఘాలలోని మహిళలలు గ్రామ పంచాయితి మరియు ఇతర ప్రభుత్వ సంస్థలతో కలిసి పని చేయుటకు కొరకు
13. సంఘాలలోని మహిళలకు అవసమైన శిక్షణ ఇప్పించ డానికి.
14. మార్కెటింగ్ చేయడానికి ఇతర సంస్థల నుండి వచ్చే నిధిని అందించడానికి
15. చిన్న సంఘాలకు మరియు మండల సమాఖ్యను మధ్యవర్తిగా పని చేయుటకొరకు

24.a.పుస్తక నిర్వహణ

పుస్తక నిర్వహణ నిర్వచనం: సంఘంలో నిరంతరం జరిగే ఆర్థిక లావాదేవిలను మరియు సామజిక అంశాల పై చర్చించి తీసుకున్న నిర్ణయాలను గణిత సూత్ర ప్రకారం మరియు అక్షర రూపంలో సంబందిత పుస్తకాలలో నమోదు చేయు ప్రక్రియ ను (వ్రాసే పద్దతి) పుస్తక నిర్వహణ అంటారు.

b.పుస్తక నిర్వహణ ఎందుకు?

సంఘాలను సామాజిక సంస్థలు అంటారు సామాజిక సంస్థలలో పుస్తక నిర్వహణ అనేది ఒక భాధ్యత, ఎందుకు అనగా సంఘం సంఘ సభ్యులకు ఆర్థిక, సామాజిక, వ్యక్తిగత సమాచారం ఇవ్వడం సంస్థ యొక్క భాద్యత. కాబట్టి సంఘంలో పుస్తక నిర్వహణ తప్పకుండా చేయాలి.

c.పుస్తక నిర్వహణ లాభాలు:

1. సంఘ సభ్యులకు సంఘంపై నమ్మకం పెరుగుతుంది
2. సంఘం యొక్క ఆర్థిక స్థితి తెలుస్తుంది
3. సంఘ సభ్యురాలి వ్యక్తిగత సమాచారం తెలుస్తుంది
4. సంఘం యొక్క కట్టుబాట్లు తెలుస్తాయి
5. ఇతర సంస్థలనుండి ఆర్థిక సహాయం లభిస్తుంది
6. సంఘం యొక్క చరిత్ర తెలుస్తుంది
7. సంఘంలో చిన్న మరియు పెద్ద అప్పుల వివరాలతోపాటు అప్పు అవసరాలు కూడ తెలుస్తాయి
8. సంఘం యొక్క పారదర్శకత పెరుగుతుంది
9. సంఘం యొక్క ఆడిట్ చేయడం మరియు గ్రేడింగ్ తీయడం సులభతరం అవుతుంది

d.సంఘ పుస్తకాలు ఎవరి - ఎవరికి ఉపయోగ పడుతాయి ?

1. సభ్యుల కొరకు
2. సంఘ ప్రతినిధుల కొరకు
3. గ్రామసంఘం కు
4. బ్యాంకుకు
5. ఆడిటర్ కు
6. ప్రభుత్వ పథకాల కొరకు
7. ప్రోత్సాహక సంస్థలకు

25.a.SHG బుక్ కీపర్

సంఘం యొక్క పుస్తకాలను వ్రాసే వ్యక్తిని బుక్ కీపర్ అంటారు

b.బుక్ కీపర్ అర్హతలు

1. కనీసం 18 సం॥ రాల వయస్సు కల్గి ఉండాలి
2. ఆ గ్రామ మహిళ అయి ఉండాలి
3. పేద, నిరుపేద కుంటుంబానికి సంబందించిన మహిళ అయి ఉండాలి
4. కనీసం 10వ తరగతి వరకు చదివి ఉండాలి
5. వివాహిత అయి ఉండాలి
6. సంఘం సభ్యురాలై ఉండాలి
7. నిజాయితి పరురాలై ఉండాలి
8. సహనం, సేవభావం, నిరుపేద, పేదల పట్ల గౌరవం కలిగి ఉండాలి
9. సమయ పాలన పాటించాలి

c.బుక్ కిపర్ ఎంపిక

1. సంఘం యొక్క సభ్యురాలికి మొదటి ప్రాదాన్యత
2. సంఘం యొక్క సభ్యురాలి కుటుంభసభ్యులు అయిన కూతురు/కోడలికి రెండవ పాధాన్యత ఇవ్వాలి
3. మూడవ ప్రాధాన్యత ఊరిలోని ఇతర సంఘం సభ్యురాలికి ఇవ్వాలి
4. అదే ఊరి మహిళకు ఆఖరి ప్రాదాన్యత ఇవ్వాలి

d.బుక్ కీపర్ చేయాల్సిన పనులు

1. బుక్ కీపర్ సంఘం యొక్క సమావేశానికి 10 నిమిషాల ముందు హాజరు కావాలి
2. సంఘ ప్రతినిధుల నుండి పుస్తకాలు తీసుకోవాలి
3. సంఘ మింటింగ్ లో గత సమావేశం తీర్మానాన్ని చదివి వినిపించాలి
4. సంఘ సమావేశంలో ఎజెండా ప్రకారం తీర్మాణాలను మరియు ఆర్థిక లావాదేవీలను సభ్యుల సమక్షంలోనే పుస్తకాలలో పూర్తి చేయాలి
5. సంఘం యొక్క కట్టుబాట్లను ప్రతి సమావేశం లో గుర్తు చేస్తుండాలి
6. ప్రతినెల సంఘం యొక్క మాసనివేదికను తయారు చేసి సంఘ ప్రతినిధులకు ఇవ్వాలి
7. ప్రభుత్వ పథకాల గురించి తెలుసుకొని వెంటనే ఆ పథకం గురించి సభ్యులకు వెంటనే తెలియజేయాలి
8. సంఘం యొక్క ఆడిట్ ఆడిటర్ చేస్తున్నప్పుడు ఆడిటర్ కు సహాయం చేయాలి
9. సమావేశం చివరిలో తీర్మాణాన్ని చదివి వినిపించిన తర్వాత సభ్యుల సంతకాలు చేపించాలి

e.బుక్ కీపర్ చేయకూడని పనులు:

1. సంఘ సమావేశానికి ఆలస్యంగా రాకూడదు
2. సంఘం యొక్క మీటింగ్ వసూలు అయిన ధనరాశిని తాకకూడదు మరియు ఆర్థిక లావాదేవీలు జరుపకూడదు
3. పుస్తకాల్లో రాసేటప్పుడు కొట్టివేతలు ఉండ కూడదు మరియు పేజీలు చించకూడదు
4. సంఘంలోని తీర్మాణాలను మరియు ఆర్థిక లావా దేవీలను ఇతరులకు చెప్పకూడదు
5. పుస్తకాలు రాస్తున్నప్పుడు మద్య మద్యలో లేచి వెళ్ళ కూడదు
6. సభ్యులను పక్షపాత వైఖరిలో చూడ కూడదు
7. పుస్తకాలు ఎట్టి పరిస్థితిలో కూడా తన వద్ద పెట్టుకోరాధు

26.సంఘం పుస్తకాల రకాలు:

1. సమవేశ తీర్మాణ పుస్తకము (మినిట్స్)
2. స్వయం సహాయక సంఘం ఆర్థిక లావాదేవీల సమగ్ర సమాచార పుస్తకం/పత్రం
3. సభ్యుల వ్యక్తిగత పాస్ పుస్తకం

27.సమవేశ తీర్మాణ పుస్తకము (మినిట్స్)

1. తీర్మాణపుస్తకం వ్రాసే పద్ధతి

తీర్మాణపుస్తక నిర్వచనం: సమావేశంలో సంఘం యొక్క ఆర్ధిక, పరిపాలన, మరియు సామాజిక అంశాల పై చర్చించి తీసుకున్న నిర్ణయాలను నమోదు చేసే పుస్తకాన్ని తీర్మానపుస్తకం అంటారు. సామాజిక సంస్థలలో ఈ పుస్తకాన్ని "తల్లి" పుస్తకం అంటారు.

తీర్మాన పుస్తకం వ్రాసే పద్ధతి నమూన

సమావేశపు సంఖ్య:-

తేదీ:

సమయం:-

వారం:

1. సంఘం పేరు:
2. గ్రామం పేరు :
3. సమావేశపు స్థలం:
4. ఈ సమావేశపు అధ్యక్షురాలి పేరు:
5. మొత్తం సభ్యుల సంఖ్య:
6. హాజరు అయిన సభ్యుల సంఖ్య:
7. హాజరు కాని సభ్యుల సంఖ్య:

సంఘ సమావేశపు ఎజెండా అంశాలు

1. ప్రార్ధన
2. పరిచయాలు
3. హాజరు
4. గత నెల సమావేశపు ఎజెండాపై సమీక్ష
5. పొదుపు, అప్పు కిస్తీలు, వడ్డీలు, జరిమానాల వసూలు
6. కొత్తఅప్పుమంజూరి
7. జమలు-చెల్లింపులు
8. బ్యాంకు లావాదేవిలు
9. సామాజిక అంశాలు
10. సమావేశపు వివరాలను తెలియచేయుట
11. ఇతర అంశాలు

అంశం: ప్రార్థన

తీర్మాణం: ఈ సమావేశం "ప్రార్థన గీతం పాడి" ప్రారంభించుకున్నాము

1. **అంశం:పరిచయాలు**

తీర్మాణం: ఈ సమావేశానికి హాజరు అయిన సభ్యులందరు తమ పేరు, సంఘం పేరు, హోదా గ్రామ సంఘం పేరు, గ్రామం పేరు చెప్పుకుంటు పరిచయాలు చేసుకున్నాము

2. **అంశం: హాజరు**

తీర్మాణం: ఈ సమావేశానికి కు గాను ___ మంది సభ్యులకు గాను _____ మంది సభ్యులము హాజరు అయినాము

3. **అంశం: గతసమావేశపు ఎజెండా అంశాలపైచర్చ**

తీర్మాణం: ఈసమావేశంలో గత సమావేశపు ఎజెండా అంశాలను బుక్ కీపర్ చదివి వినిపించగా అట్టి అంశాలపై అందరు కలిసి సమిక్ష చేసి నిర్నయాలు తీసుకున్నాము.

4. **అంశం: పొదుపు వసూలు**

తీర్మాణం: ఈ సమావేశంలో _____ మంది సభ్యుల నుండి రూ.____________లు పొదుపులు వసూలు చేసుకున్నాము.

అంశం.5: అసలు, వడ్డీ, జరిమానాల వసూలు

తీర్మానం అసలు, వడ్డీ జరిమానాల వసూలుపట్టిక:

క్ర. సం	సభ్యురాలి పేరు	పొదుపు	బ్యాంకు అప్పు				VO అప్పు				స్త్రీనిధి అప్పు				అంతర్గత అప్పు				మొత్తం రూపాయలు
			ప్రారంబ అప్పు నిల్వ	అసలు	వడ్డీ	ముగింపు అప్పు నిల్వ	ప్రారంబ అప్పు నిల్వ	అసలు	వడ్డీ	ముగింపు అప్పు నిల్వ	ప్రారంబ అప్పు నిల్వ	అసలు	వడ్డీ	ముగింపు అప్పు నిల్వ	ప్రారంబ అప్పు నిల్వ	అసలు	వడ్డీ	ముగింపు అప్పు నిల్వ	
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14	15	16	17	18	19	20

అంశం.6: కొత్త అప్పు మంజూరి పై చర్చ

తీర్మానం: కొత్త అప్పు మంజూరి పట్టిక

క్ర.సం	సభ్యురాలి పేరు	అప్పు రకం (బ్యాంకు, VO, స్త్రీనిధి, అంతర్గత)	అప్పు అవసరం	కోరిన అప్పు మొత్తం	మంజూరి చేసిన అప్పు మొత్తం	కిస్తి సంఖ్య	సభ్యురాలి సంతకం

అంశం.7:జమలు - చెల్లింపుల వివరాలు					
క్ర సం	**జమలు**	**రూ.లు**	**క్ర సం**	**చెల్లింపులు**	**రూ.లు**
	ప్రారంభ నగదు నిల్వ			కొత్త అప్పు మంజూరి	
	పొదుపు వసూలు			గ్రామ సంఘం అసలు	
	బ్యాంకు అప్పు వసూలు			గ్రామ సంఘం వడ్డీ	
	బ్యాంకు వడ్డీ వసూలు			స్త్రీనిధి అసలు	
	vo అప్పు వసూలు			బ్యాంకు అప్పు చెల్లింపు	
	vo వడ్డీ వసూలు			బుక్ కీపర్ వేతనం	
	స్త్రీనిది అప్పు వసూలు			ప్రయాణ ఖర్చులు	
	అంతర్గత అప్పు వసూలు			స్టేషనరి	
	అంతర్గత వడ్డీ వసూలు			ఇతర ఖర్చులు	
	జరిమానాలు			బ్యాంకు పొదుపు ఖాతా లో జమ	
	ఇతరములు				
	బ్యాంకు విత్ డ్రాలు				
				ముగింపు నగదు నిల్వ	
	మొత్తం			**మొత్తం**	

8. అంశం: బ్యాంకు లావాదేవిల పై చర్చ

తీర్మాణం: ఈ సమావేశంలో గత సమావేశంలో బ్యాంకు లో నగదు జమ చేశారా లేద రశీదులు చెక్ చేశాము మరియు ఈనెల బ్యాంకు లో నగదు మరియు విత్ డ్రాల పై చర్చిస్తు రూ.____________ బ్యాంకు లో నగదు జమ చేయాలని రూ. ___________ విత్ డ్రా చేయాలని తీర్మానించుకున్నాము.

9. అంశం: సామాజిక అంశాలు మరియు సమస్యలపై చర్చ

తీర్మాణం: ఈ సమావేశంలో సామాజిక అంశం పై చర్చిస్తు వచ్చెవెల VO ఆధ్వర్యం లో మహిళ దినోత్సవ కార్యక్రమం సందర్బంగా గ్రామంలో చేపట్టబోయే ర్యాలిలో సంఘం సభ్యులందరము పాల్గొనాలని తిర్మనించుకున్నాము మరియు మన వీదిలో లైట్లు రావడం లేదు కావున వీదిలోని మహిళలు అందరు గ్రామపంచాయతి కార్యలయంకు వినతి పత్రం వ్రాసి ఇవ్వాలని తీర్మనించుకున్నాము

10. అంశం: VO మీటింగ్ లో చర్చించిన అంశాలను తెలియచేయడం

తీర్మాణం: ఈసమావేశంలో గత VO E.C. సమావేశంలో చర్చించి తీసుకున్న నిర్ణయాలను సభ్యులకు సంఘ ప్రతినిధులు సమాచారం తెలియజేసారు

11. అంశం: ప్రభుత్వ పథకాల పై చర్చ

తీర్మాణం: ఈసమావేశంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన అప్పుపై భీమ పతకం గూర్చి సంఘ ప్రతినిధులు సభ్యులకు సమాచారం తెలియజేశారు

12. అంశం: సమావేశం ముగింపు

తీర్మాణం: ఈ సమావేశంలోని ఎజెండా అంశాలు చదివి వినిపించిన తర్వాత వచ్చే సమావేశం సభ్యురాలి ఇంటి దగ్గర ఏర్పాటు చేసుకోవాలని తీర్మానించుకున్నాము ఈ సమావేశపు అధ్యక్షురాలు సభ్యులకు ధన్యవాదాలు చెప్పి ఈసమావేశం ముగించడం జరిగింది.

క్ర సం	సభ్యురాలి పేరు	సంతకం
1		
2		
3		
4		
5		
6		
7		
8		
9		
10		
11		
12		
13		
14		
15		

28. 2. స్వయం సహాయక సంఘం ఆర్థిక లావాదేవీలసమగ్ర సమాచార పుస్తకం/పత్రం:

నిర్వచనం: సంఘ సమావేశంలో జరిగే ఆర్థిక లావాదేవీలను వివిధ పట్టిక రూపాలలో వ్రాసే పుస్తకాన్నే స్వయం సహాయక సంఘం ఆర్థిక లావాదేవీలసమగ్ర సమాచార పుస్తకం/పత్రం అంటారు

స్వయం సహాయక సంఘం ఆర్థిక లావాదేవీలసమగ్ర సమాచార పుస్తకం/పత్రం వ్రాసే పద్ధతి(నమూనా):

స్వయం సహాయక సంఘం ఆర్థిక లావాదేవీల సమగ్ర సమాచార పత్రం

నెల: | సంవత్సరం | చివరి మీటింగ్ తేదీ:

సభ్యుల అప్పుల రీపేమెంట్ పట్టిక

క్ర.సం	సభ్యురాలి పేరు	హాజరు	బ్యాంకు లింకేజి అప్పు					స్త్రీనిధి అప్పు					గ్రామ సంఘం అప్పులు (CIF ఇతర అప్పులతో కలిపి)						సంఘం అంతర్గత అప్పులు						ఈ నెల ఇచ్చిన కొత్త అప్పులు	
			ప్రారంభ అప్పు నిల్వ	చెల్లించ వలసిన వాయిదా	చెల్లించిన మొత్తం	ఈ నెల జమ అయిన వడ్డీ/ఇతర చార్జీలు	ముగింపు నిల్వ	ప్రారంభ అప్పు నిల్వ	చెల్లించ వలసిన వాయిదా	చెల్లించిన మొత్తం	ఈ నెల జమ అయిన వడ్డీ/ఇతర చార్జీలు	ముగింపు నిల్వ	ప్రారంభ అప్పు నిల్వ	చెల్లించ వలసిన అసలు	చెల్లించ వలసిన వడ్డీ	చెల్లించిన అసలు	చెల్లించిన వడ్డీ	ముగింపు అప్పు నిల్వ	ప్రారంభ అప్పు నిల్వ	చెల్లించ వలసిన అసలు	చెల్లించ వలసిన వడ్డీ	చెల్లించిన అసలు	చెల్లించిన వడ్డీ	ముగింపు అప్పు నిల్వ	అప్పు రకం	అప్పు మొత్తం
	1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14	15	16	17	18	19	20	21	22	23	24	25	26
1																										
2																										
3																										
4																										
5																										
6																										
7																										
8																										
9																										
10																										
11																										
12																										
13																										
14																										
15																										
మొత్తం																										

సభ్యుల పొదుపుల పట్టిక						సభ్యుల ఇతర లావాదేవీల పట్టిక			
తప్పనిసరి పొదుపులు			ఇతర పొదుపులు			ఇతర వసూల్ల మొత్తం	భీమా ప్రీమియం మొత్తం	సభ్యులకు చెల్లింపులు	
గత నెల వరకు పొదుపుల మొత్తం	ఈ నెల కట్టిన పొదుపులు	ఇప్పటివరకు మొత్తం పొదుపులు (48+49)	ప్రారంభ పొదుపుల మొత్తం	ఈ నెల కట్టిన పొదుపులు	ఇప్పటివరకు మొత్తం పొదుపులు (51+52)			వివరములు	మొత్తం
48	49	50	51	52	53	54	55	56	57

సంఘం సభ్యులకిచ్చిన అప్పుల వివరాల పట్టిక								
అప్పు రకం	ఈ నెల ప్రారంభ అప్పు నిల్వ	చెల్లించవలసిన అసలు/EMI	చెల్లించవలసిన వడ్డీ	చెల్లించిన అసలు/EMI	చెల్లించిన వడ్డీ	ఈ నెల బకాయి (అసలు+ వడ్డీ)	ఈ నెల కొత్త అప్పు	ఈ నెల ముగింపు అప్పు నిల్వ (32-35+38)
	32	33	34	35	36	37	38	39
బ్యాంకు అప్పులు								
స్త్రీనిధి అప్పులు								
స్త్రీనిధి ఇతర అప్పులు								
గ్రామ సంఘం అప్పులు (CIF ఇతర అప్పులతో కలిపి)								
సంఘం అంతర్గత అప్పులు								
మొత్తం								

సంఘం ఇతర సంస్థల నుండి తీసుకున్న ఋణాల వివరాల పట్టిక								
ఋణ రకం	ఈ నెల ప్రారంభ ఋణ నిల్వ	సంస్థలకు చెల్లించవలసిన అసలు/EMI	సంస్థలకు చెల్లించవలసిన వడ్డీ	సంస్థలకు చెల్లించిన అసలు/EMI	సంస్థలకు చెల్లించిన వడ్డీ	ఈ నెల సంస్థలకు బకాయి (అసలు+ వడ్డీ) (33+34-35-36)	సంస్థలకు నుండి కొత్త ఋణం	ఈ నెల ముగింపు ఋణ నిల్వ (40-43+46)
	a	41	42	43	44	45	46	47
బ్యాంకు ఋణం								
స్త్రీనిధి ఋణం								
స్త్రీనిధి ఇతర రుణాలు								
గ్రామ సంఘం రుణాలు (CIF ఇతర ఋణాలతో కలిపి)								
సంఘం అంతర్గత అప్పులు								
మొత్తం								

బ్యాంకు లావాదేవీలు					
క్ర సం	**జమలు**	**రూ.లు**	**క్ర సం**	**చెల్లింపులు**	**రూ.లు**
	ప్రారంబ నిల్వ			బ్యాంకు చార్జీలు	
	బ్యాంకు నిల్వ పై వడ్డీ			బ్యాంకు నుండి తీసుకున్నవి	
	బ్యాంకు లో జమ చేసినవి			ముగింపు నిల్వ	
		మొత్తం			మొత్తం

వసూళ్ళు మరియు చెల్లింపుల పట్టిక

క్ర.సం	వసూళ్ళు	ఈ నెల మొత్తం	ఏప్రిల్ నుండి ఈ నెల వరకున్న మొత్తం	క్ర.సం	చెల్లింపులు	ఈ నెల మొత్తం	ఏప్రిల్ నుండి ఈ నెల వరకున్న మొత్తం
	ప్రారంభ చేతి నిల్వ				సంఘం స్త్రీనిధిలో చేసిన పొదుపులు		
	ప్రారంభ బ్యాంకు నిల్వ				సంఘం గ్రామ సంఘంలో చేసిన పొదుపు		
	సభ్యుల బ్యాంకు అప్పుకు చెల్లించిన అసలు				సంఘం బ్యాంకు రుణానికి చెల్లించిన అసలు		
	సభ్యులు స్త్రీనిధి మరియు స్త్రీనిధి ఇతర అప్పులకు చెల్లించిన అసలు				సంఘం స్త్రీనిధి మరియు స్త్రీనిధి ఇతర రుణాలకు చెల్లించిన అసలు		
	సభ్యులు CIF మరియు ఇతర అప్పులు (BL,SN కాకుండా మిగతా అన్ని అప్పుల)నుండి వసూలైన అసలు				సంఘం చెల్లించిన ఇతర ఋణములు (BL, SN కాకుండా) అసలు		
	సభ్యులు సంఘం అంతర్గత అప్పులకు చెల్లించిన అసలు				సభ్యులకు ఇచ్చిన అప్పుల మొత్తం		
	తప్పనిసరి పొదుపుల మొత్తం				సంఘం గ్రామ సంఘంలో చెల్లించిన వాటాధానం		
	ఇతర పొదుపుల మొత్తం				సభ్యులకు చెల్లింపులు		
	సంఘం ఇతర సంస్థల నుండి తీసుకున్న కొత్త రుణాలు				స్త్రీనిధి రుణాలపై వచ్చిన VLR ను స్త్రీనిధి ఋణ ఖాతాకు చేసిన జమ		
	స్త్రీనిధి ఋణాల పై వచ్చిన VLR మొత్తం				బ్యాంకు ఋణాల పై వచ్చిన VLR ను బ్యాంకు ఋణ ఖాతాకు చేసిన జమ		
	బ్యాంకు ఋణాల పై వచ్చిన VLR మొత్తం				సంఘం గ్రామ సంఘం/ మండల సమాఖ్యకు కట్టిన భీమా ప్రీమియం		
	సభ్యుల నుండి వసూలైనభీమా ప్రీమియం				బ్యాంకు లో ఫిక్స్ డ్ డిపాజిట్లు		
	అప్పు భీమా క్లెయిం మంజూరు అయితే సంఘానికి వచ్చిన మొత్తం				ముగింపు చేతి నిల్వ		
	ఇతర సంస్థలు వాపసు ఇచ్చిన డిపాజిట్లు				ముగింపు బ్యాంకు నిల్వ		
	వసూళ్ళ మొత్తం				చెల్లింపుల మొత్తం		
	ఆదాయం				వ్యయం		
	సభ్యుల అన్ని రకాల అప్పుల పై వడ్డీ				సంఘం అన్ని రకాల ఋణాల పై చెల్లించిన వడ్డీ		
	ఇతర వసూళ్లు				VO కు చెల్లించిన సభ్యత్వ రుసుం		
	SB ఖాతా నిల్వ పై వచ్చిన వడ్డీ				సేవా రుసుము		
	ఫిక్స్ డ్ డిపాజిట్ల పై వచ్చిన వడ్డీ				ఇతర ఖర్చులు		
	మొత్తం డిపాజిట్ల పై వచ్చిన వడ్డీ				SB బ్యాంకు ఖాతా సేవా రుసుం		
	మొత్తం ఆదాయం (73+74+75+76+77)				మొత్తం వ్యయం (95+96+97+98+99)		
	మొత్తం వసూళ్లు (72+78)				మొత్తం చెల్లింపులు (94+100)		
	ఈ సంవత్సరం ఖర్చుల పై మిగులు (ఆదాయం-వ్యయం) (78-100)						

29. సభ్యుల వ్యక్తిగత పాస్ పుస్తకము:

నిర్వచనం: సంఘ సభ్యురాలి వ్యక్తిగత సమాచారం, వ్యక్తి గత ఆర్థిక సమాచారాన్ని నమోదు చేయు పుస్తకాన్నే సభ్యుల వ్యక్తిగత పాస్ పుస్తకము అంటారు

సభ్యురాలి వ్యక్తిగత పాస్ పుస్తకం నమూనా

సభ్యురాలి ఫోటో

సభ్యురాలి పేరు ఇంటిపేరుతో సహా :	
భర్త/తండ్రి/తల్లి పేరు :	
సంఘంలో చేరిన తేది :	
ఆధార్ నెంబర్ :	
పుట్టిన తేది (తేది/నెల/సం) :	
వయస్సు:	
కులం(యస్.సి/యస్. టి/బిసి/మైనారిటీ/ఓసి/ఇతరులు)	
సభ్యురాలి విద్యార్హత:	
వృత్తి:	
రేషన్ కార్డు నెంబర్:	
ఉపాధి హామీ జాబు కార్డు నెంబర్:	
సభ్యురాలి వ్యక్తిగత బ్యాంకు ఖాతా నెంబర్:	
బ్యాంకు బ్రాంచ్ పేరు:	
బ్యాంకు IFSC కోడ్:	
సభ్యురాలి సెర్ప్ ID నెంబర్:	
సభ్యురాలి యెన్.ఆర్.ఎల్.ఎం ID నెంబర్:	
సభ్యురాలి లోకోస్ ID నెంబర్:	
నామినీ పేరు:	
వయస్సు:	
నామినీతో బంధుత్వం:	
మొబైల్ నెంబర్:	

సంఘంలోని సహచర సభ్యుల సమాచారం

క్ర. సం.	సభ్యురాలి పేరు	భర్త / తండ్రి పేరు	వయస్సు	కులం	మొబైల్ నంబర్
1					
2					
3					
4					
5					
6					
7					
8					
9					
10					
11					
12					
13					
14					
15					
16					
17					
18					
19					

పొదుపు వివరాలు

పొదుపు రకం...................... (తప్పనిసరి సంఘం పొదుపు/ఇతర పొదుపు/స్త్రీనిధి పొదుపు)

తేది	గత నెల వరకు చేసిన తప్పని సరిమొత్తం పొదుపు రూపాయలు	ఈ నెలలో చెల్లించిన పొదుపు రూ.	సంఘంలో చేసిన తప్పనిసరి పొదుపుపై వచ్చిన వడ్డీ రూ.	మొత్తంపొదుపు (పొదుపు మరియు వడ్డీ కలిపి)	ప్రతినిధి సంతకం (మొదటి లేదా రెండవ లీడర్ సంతకం)
1	2	3	4	5 (2+3+4)	6

వ్యక్తిగత లోను వివరాలు (రూపాయలలో)

అప్పు సంఖ్య:

అప్పు తేది: అప్పు మొత్తం: వడ్డీ శాతం:

చెల్లించవలసిన వాయిదాలు: అప్పు అవసరం: అప్పు వాయిదా మొత్తం:

అప్పు రకం: (అంతర్గత అప్పు / సి.ఐ.ఎఫ్. అప్పు / బ్యాంకు అప్పు / డైరెక్ట్ మెంబెర్ లోన్ / స్త్రీనిధి అప్పు / ఇతర స్త్రీనిధి / ఇతరములు)

వాయిదా సంఖ్య	అప్పు చెల్లించిన తేది	ప్రారంభ అప్పు నిల్వ అసలు	గతనెల వరకు బకాయి		ఈ నెల వాయిదా (డిమాండ్)		పాత బకాయితో కలిపి చెల్లించవలసిన అప్పు వివరాలు		
			అసలు	వడ్డీ	అసలు	వడ్డీ	అసలు	వడ్డీ	మొత్తం
1	2	3	4	5	6	7	8 (4+6)	9 (5+7)	10(8+9)

చెల్లించిన అప్పు వివరాలు			అప్పు బకాయి			అప్పు నిల్వ	సంఘ లీడర్ సంతకం
అసలు	వడ్డీ	మొత్తం	అసలు	వడ్డీ	మొత్తం		
11	12	13(11+12)	14(8–11)	15(9–12)	16(14–15)	17(3–11)	18

30.సంఘాన్ని ఆడిట్ చేయడం వలన లాభాలు:

1. సభ్యులకు సంఘంపై విశ్వాసం పెరుగుతుంది.
2. సంఘం యొక్క ఆర్థిక పరిస్థితి (ఆదాయ వ్యయాలు, ఆస్తులు- బాధ్యతలు) తెలుస్తుంది.
3. ఆడిట్ చేయుట వలన లెక్కలు వ్రాయుటలో జరిగిన తప్పులను తెలుసుకొని వాటిని సరిచేయవచ్చును
4. సంఘ నిర్వహణలో జరిగిన మోసాలను కనుగొని వాటిని అరికట్టవచ్చును
5. సంఘ నిర్వహణ కట్టుబాట్ల ప్రకారం జరుగుతున్నదా లేదా తెలుసుకోవచ్చును
6. సంఘం అందించే సేవలు సభ్యుల ఆర్థిక పరిస్థితిని బాగుచేసినది లేనిది తెలుసుకోవచ్చును
7. ఆడిట్ వలన సంఘ సభ్యులలో మరియు లీడర్లలలో నిజాయితీ మరియు జవాబుదారీతనం పెంపొందించవచ్చును
8. ఆడిట్ రిపోర్టు ఆధారంతో బ్యాంకులు మరియు ఇతర సంస్థల నుండి అప్పులు పొందటానికి వీలవుతుంది
9. ఆడిట్ రిపోర్టు ఆధారంతో సభ్యుల వారిగా పొదుపు అప్పు వివరాలను తెల్సుకోవచ్చును
10. సంఘ ఆదాయ, వ్యయాలను తెల్సుకొని ఆదాయం పెంచుకోవడానికి, వ్యయాలను తగ్గించుకోవడానికి చర్యలు తీసుకోవచ్చును.
11. ఆడిట్ రిపోర్టు ఆధారంగా సంఘమును గ్రేడింగ్ చేసి సంఘ ప్రగతిని తెల్సుకోవచ్చును.
12. సంఘ లావాదేవీల పరిస్థితి తెలుసుకొని సభ్యులు, లీడర్లు బాధ్యతగా వ్యవహరించగలరు .

స్వయం సహాయక సంఘం ______________________ వ వార్షిక ఆడిట్ మరియు

ప్రగతి నివేదిక తేది __________________ నుండి __________________ వరకు

S E R P

స్వయం సహాయక సంఘం పేరు : ______________ స్థాపితం :_____________________

గ్రామం పేరు : _____________________ గ్రామ సంఘం పేరు :_____________________

మండలం పేరు : __________________ గ్రామ సంఘంలో సభ్యత్వ సంఖ్య : __________

జిల్లా పేరు : ______________ బ్యాంకు ఖాతా సంఖ్య : __________________________

బ్యాంకు పేరు : _____________________ శాఖా : ______________________________

....స్వయం సహాయక సంఘం ఆడిట్ చెక్ లిస్ట్

గ్రామ సంఘం పేరు　　　　గ్రామం పేరు　　　　మండలం

సంఘం ID నెంబర్　　　　సభ్యుల సంఖ్య

బ్యాంక్ ఖాతా నెంబర్　　　　బ్యాంక్ బ్రాంచ్　　　　సంఘం ప్రారంబించిన తేది:

విషయం	వివరాలు	వివరాలు
1. నగదు చేతి నిల్వలు	ఆడిట్ చేసే రోజు నాటికి పుస్తకములో రాసి ఉన్న సమాచారం ప్రకారం	
2. బ్యాంకు నిల్వ బ్యాంకు పాస్ పుస్తకము ననుసరించి	ఆడిట్ చేసే రోజు నాటికి పుస్తకములో రాసి ఉన్న సమాచారం ప్రకారం	
3. సంఘం కట్టుబాట్లు		
సమావేశం తేది, సమయం, స్థలం		
హాజరు %		
అపరాధములు వసూలు నిబంధన ఉన్నదా (ఉన్నది/లేదు)		
ఆలస్యంగా హాజరుకి ఎంత రూ		
ఋణములు సక్రమంగా కట్టనప్పుడు ఎంత		
ఇతర అపరాధములు		
4. పొదుపులు		
ప్రారంభంలో ఒక్కొక్క సభ్యురాలు నెలకు చేయవలసిన పొదుపు	ప్రారంభంలో ఒక్కొక్క సభ్యురాలు నెలకు చేసిన పొదుపు	ప్రస్తుతం సంఘంలో ఒక్కొక్క సభ్యురాలు నెలకు చేస్తున్న పొదుపు
సంఘంలోని పొదుపులు పంచుకున్నారా (అవును/కాదు tick చెయ్యండి)	అవును	కాదు
పంచుకొని ఉంటె ఎంత పొదుపు పంచుకున్నారు మార్చ్ 31.2022 నాటికి		
5. సంఘంలో నాయకత్వం	మొదటి లీడర్	రెండవ లీడర్
లీడర్ పేరు		
ప్రస్తుత లీడర్లు లీడర్ గా ఎంపిక కాబడిన సంవత్సరం		
ఎన్ని సంవత్సరాలుగా ఉన్నారు		
ఇప్పటి వరకు సంఘాలలో ఎంత మంది సభ్యులు లీడర్లుగా భాద్యత వహించారు (మొదటి మరియు లీడర్ కలుపుకొని)		
6. సంఘంలో పుస్తక నిర్వహణ		
సమావేశం చివరిసారిగా జరిగిన తేది (పుస్తకాలను అనుసరించి)		
సమావేశ పుస్తకం సభ్యులు సంతకాలతో చివరిసారిగా పూర్తిగా రాసి ఉన్న తేది		
ట్రాన్సాక్షన్ షీట్ రాసి ఉన్న తేది ఆడిట్ పీరియడ్ తేది నాటికి		

సంఘు సభ్యుల పొదుపులు, అప్పులు చెల్లింపులు మరియు నిల్వల పట్టిక (1 సంవత్సరం ఆడిట్ కు మాత్రమే)																				
క్ర. సం	సభ్యురాలి పేరు	పొదుపు మొత్తం	ఇతర పొదుపుల మొత్తం	మొత్తం అప్పుల నిల్వ	అంతర్గత అప్పు				బ్యాంకు అప్పు				VO అప్పు				స్త్రీనిధి అప్పు			
					గత సంవత్సరం అప్పు నిల్వ	ఈ సంవత్సరం లో తీసుకున్న కొత్త అప్పు	చెల్లించిన అసలు	ముగింపు అప్పు నిల్వ	గత సంవత్సరం అప్పు నిల్వ	ఈ సంవత్సరం లో తీసుకున్న కొత్త అప్పు	చెల్లించిన అసలు	ముగింపు అప్పు నిల్వ	గత సంవత్సరం అప్పు నిల్వ	ఈ సంవత్సరం లో తీసుకున్న కొత్త అప్పు	చెల్లించిన అసలు	ముగింపు అప్పు నిల్వ	గత సంవత్సరం అప్పు నిల్వ	ఈ సంవత్సరం లో తీసుకున్న కొత్త అప్పు	చెల్లించిన అసలు	ముగింపు అప్పు నిల్వ
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14	15	16	17	18	19	20	21

పూర్తిగా రాసి ఉన్నది		
అసంపూర్తిగా ఉన్నది		
కొట్టివేతలతో ఉన్నది		
సంఘం బ్యాంక్/స్త్రీనిధి నందు ఫిక్స్డ్ డిపాజిట్ చేసిన మొత్తాల వివరాలు	బ్యాంకు పేరు, డిపాజిట్ తేది, డిపాజిట్ మొత్తం	ఫిక్స్డ్ డిపాజిట్ బాండ్ ఉన్నది/లేదు
బ్యాంకు వివరాలు		
రెండవ బ్యాంకు వివరాలు		
స్త్రీనిధి బ్యాంకు		
సంఘ సమావేశంలోనే పొదుపులు, అప్పులు వసూలు చేస్తున్నారా (tick చెయ్యండి)	అవును	కాదు
సక్రమంగా అప్పు కట్టని సభ్యుల వివరాల పేరు	అప్పు నిల్వ	చివరి సారిగా చెల్లించిన తేది
1		
2		
3		
4		
5		
6		
సంఘ లాభదాయకత	లాభంలో ఉంది	నష్టంలో ఉంది

సంఘం ప్రారంభం నుండి సంఘానికి వచ్చిన బ్యాంకు లింకేజి/ఇతర ముగిసిన అప్పుల వివరాలు

క్ర.సం.	సంవత్సరం	బ్యాంకు స్త్రీనిధి / VO / CIF	తీసుకున్న మొత్తం	తిరిగి చెల్లించిన మొత్తం
	మొత్తం			

సంఘంలో గమనించిన ఇతర అంశాలు :

ఆడిట్ నివేదికను స్వయం సహాయక సంఘం సమావేశంలో ....తేదిన ప్రవేశపెట్టడమైనది.

BK సంతకం **CC సంతకం** **గ్రూపు లీడర్ల సంతకం (గ్రూపు ముద్ర)**

స్వయం సహాయక సంఘాల ఆడిట్ 20 - 20

గ్రామ సంఘం : సంఘం పేరు : సంఘం ID : ఆడిట్ చేసిన తేది :

సంఘం లీడర్ల పేరు : 1. 2.

సంఘం ప్రారంభ తేది : బ్యాంకు : బ్రాంచ్ : పొదుపు ఖాతా :

సంఘం ప్రాథమిక సమాచారం				సభ్యుల అప్పుల వివరాలు						
క్ర.సం.	సభ్యురాలి పేరు	భర్త పేరు	సభ్యురాలి పొదుపు మొత్తం ఆడిట్ చేసిన నాటికి	సొంత నిధుల నుండి తీసుకున్న అప్పు నిల్వ	బ్యాంకు ఋణం అప్పు నిల్వ	స్త్రీనిధి ఋణం అప్పు నిల్వ	గ్రామ సంఘం ఋణం అప్పు నిల్వ	సి.ఐ.ఎఫ్ అప్పు నిల్వ	మొత్తం నిల్వ	సభ్యురాలి సంతకం
1										
2										
3										
4										
5										
6										
7										
8										
9										
10										
11										
12										
13										
14										
15										

గ్రామ సంఘం పొదుపుల మొత్తం : .... స్త్రీనిధి పొదుపుల మొత్తం : ....

స్వయం సహాయక సంఘం పేరు : గ్రామ సంఘం పేరు :

గ్రామం పేరు : మండలం పేరు : జిల్లా పేరు :

____________________నుండి ____________________నాటికి వసూలు - చెల్లింపుల పట్టిక

క్రసం		వసూలు వివరములు	మొత్తం రూ	క్రసం		చెల్లింపుల వివరములు	మొత్తం రూ
1		**ప్రారంభ నిల్వలు**		1		**సంఘం చెల్లించిన ఋణాలు**	
	1	నగదు నిల్వ			1	గ్రామ సంఘం అప్పులు	
	2	బ్యాంకు నిల్వ			2	బ్యాంకు అప్పులు	
2		**సభ్యుల నుండి పొదుపు వసూలు**			3	స్త్రీనిధి అప్పులు	
	1	సాధారణ పొదుపులు			4	స్త్రీనిది పి.ఓ.పి అప్పులు	
	2	ఇతర పొదుపులు			5	ఇతర అప్పులు	
3		**సభ్యుల నుండి అప్పుల వసూలు**		2		**సంఘం చెల్లించిన ఋణాలపై వడ్డీలు**	
	1	అంతర్గత అప్పులు			1	గ్రామ సంఘం అప్పుల వడ్డీలు	
	2	గ్రామ సంఘం అప్పులు			2	బ్యాంకు అప్పుల వడ్డీలు	
	3	బ్యాంకు అప్పులు			3	స్త్రీనిధి అప్పుల వడ్డీలు	
	4	స్త్రీనిధి అప్పులు			4	స్త్రీనిధి పి.ఓ.పి అప్పుల వడ్డీలు	
	5	స్త్రీనిది పి.ఓ.పి అప్పులు			5	ఇతర అప్పుల వడ్డీలు	
	6	ఇతర అప్పులు		3		**సంఘం ద్వారా అయిన ఖర్చులు**	
4		**సభ్యుల నుండి వచ్చిన ఆదాయాలు**			1	బుక్ కీపర్ వేతనం	
	1	సభ్యత్వ రుసుం / రీనివాల్ ఫీజు			2	ప్రయాణ ఖర్చులు	
	2	అంతర్గత అప్పుల వడ్డీలు			3	స్టేషనరి & జిరాక్స్	
	3	గ్రామ సంఘం అప్పుల వడ్డీలు			4	గ్రామ సంఘం జరిమానాలు	
	4	బ్యాంకు అప్పుల వడ్డీలు			5	సంఘం ఆడిట్ ఫీజు	
	5	స్త్రీనిధి అప్పుల వడ్డీలు			6	బ్యాంకు చార్జీలు	
	6	స్త్రీనిధి పి.ఓ.పి అప్పుల వడ్డీలు			7	ఇతర ఖర్చులు	
	7	ఇతర అప్పుల వడ్డీలు		4		**సభ్యులు సంఘం నుండి పంచుకున్న గ్రాంట్లు**	
5		**సంఘంనకు వచ్చిన ఇతర ఆదాయాలు**			1	మ్యాచింగ్ గ్రాంట్ / రివాల్వింగ్ ఫండ్	
	1	బ్యాంకు ఖాతా పై వచ్చిన వడ్డీ			2	బ్యాంకు పావలా వడ్డీ/వడ్డీ లేని ఋణం వడ్డీ	
	2	సేవా రుసుములు			3	స్త్రీనిధి వడ్డీ లేని ఋణం వడ్డీ	
	3	సభ్యుల నుండి జరిమానాలు		5		**సంఘం సభ్యులకు అప్పుల మంజూరి**	
6		**సంఘంనకు వచ్చిన ఋణాలు**			1	అంతర్గత అప్పులు	
	1	గ్రామ సంఘం అప్పులు			2	గ్రామ సంఘం అప్పులు	
	2	బ్యాంకు అప్పులు			3	బ్యాంకు అప్పులు	
	3	స్త్రీనిది అప్పులు			4	స్త్రీనిధి అప్పులు	
	4	స్త్రీనిది పి.ఓ.పి అప్పులు			5	స్త్రీనిది పి.ఓ.పి అప్పులు	
	5	ఇతర అప్పులు			6	ఇతర అప్పులు	
7		**సంఘంనకు వచ్చిన గ్రాంట్లు**		6		**సభ్యుల పొదుపు వాపసులు**	
	1	మ్యాచింగ్ గ్రాంట్ / రివాల్వింగ్ ఫండ్			1	సాధారణ పొదుపులు	
	2	బ్యాంకు పావలా వడ్డీ/వడ్డీ లేని ఋణం వడ్డీ			2	ఇతర పొదుపులు	
	3	స్త్రీనిధి వడ్డీ లేని ఋణం వడ్డీ		7		**సంఘం చేసిన పెట్టుబడులు/డిపాజిట్లు**	
					1	గ్రామ సంఘం వాటాధనం	
					2	గ్రామ సంఘం పొదుపులు	
						స్త్రీనిధి పొదుపులు / డిపాజిట్లు	
				8		**ముగింపు నిల్వలు**	
					1	నగదు నిల్వ	
					2	బ్యాంకు నిల్వ	
		మొత్తం				**మొత్తం**	

వి.ఓ.ఏ సంతకం బుక్ కీపర్ సంతకం సి.సి. సంతకం ధృవీకరించినవారి సంతకం

(CBOA/APM/DPM/ADDL.DRDO)

స్వయం సహాయక సంఘం పేరు : గ్రామ సంఘం పేరు :

గ్రామం పేరు : మండలం పేరు : జిల్లా పేరు :

________________________నుండి __________________నాటికి ఆదాయ - వ్యయాల పట్టిక

క్రసం		వ్యయాల వివరములు	మొత్తం రూ	క్రసం		ఆదాయాల వివరములు	మొత్తం రూ
1	సంఘం చెల్లించిన ఋణాలపై వడ్డీలు			1	సభ్యుల నుండి వచ్చిన ఆదాయాలు		
	1	గ్రామ సంఘం అప్పుల వడ్డీలు			1	సభ్యత్వ రుసుం / రీనివాల్ ఫీజు	
	2	బ్యాంకు అప్పుల వడ్డీలు			2	అంతర్గత అప్పుల వడ్డీలు	
	3	స్త్రీనిధి అప్పుల వడ్డీలు			3	గ్రామ సంఘం అప్పుల వడ్డీలు	
	4	స్త్రీనిధి పి.ఓ.పి అప్పుల వడ్డీలు			4	బ్యాంకు అప్పుల వడ్డీలు	
	5	ఇతర అప్పుల వడ్డీలు			5	స్త్రీనిధి అప్పుల వడ్డీలు	
2	సంఘం ద్వారా అయిన ఖర్చులు				6	స్త్రీనిధి పి.ఓ.పి అప్పుల వడ్డీలు	
	1	బుక్ కీపర్ వేతనం			7	ఇతర అప్పుల వడ్డీలు	
	2	ప్రయాణ ఖర్చులు		2	సంఘంనకు వచ్చిన ఇతర ఆదాయాలు		
	3	స్టేషనరి & జిరాక్స్			1	బ్యాంకు ఖాతా పై వచ్చిన వడ్డీ	
	4	గ్రామ సంఘం జరిమానాలు			2	సేవా రుసుములు	
	5	సంఘం ఆడిట్ ఫీజు			3	సభ్యుల నుండి జరిమానాలు	
	6	బ్యాంకు చార్జీలు					
	7	ఇతర ఖర్చులు					
3	మిగులు ఆదాయం			3	మిగులు నష్టం		
	మొత్తం				మొత్తం		

________________________నుండి __________________నాటికి ఆస్తులు - బాధ్యతల పట్టిక

క్రసం		బాధ్యతల వివరములు	గత సం.	ప్రస్తుతం	క్రసం		ఆస్తుల వివరములు	గత సం.	ప్రస్తుతం
1	సభ్యుల పొదుపు వాపసులు				1	సంఘం సభ్యుల నుండి అప్పుల నిల్వలు			
	1	సాధారణ పొదుపులు				1	అంతర్గత అప్పులు		
	2	ఇతర పొదుపులు				2	గ్రామ సంఘం అప్పులు		
2	సంఘం చెల్లించవలసిన ఋణాల నిల్వలు					3	బ్యాంకు అప్పులు		
	1	గ్రామ సంఘం అప్పులు				4	స్త్రీనిధి అప్పులు		
	2	బ్యాంకు అప్పులు				5	స్త్రీనిది పి.ఓ.పి అప్పులు		
	3	స్త్రీనిది అప్పులు				6	ఇతర అప్పులు		
	4	స్త్రీనిది పి.ఓ.పి అప్పులు			2	సంఘం చేసిన పెట్టుబడులు/డిపాజిట్లు			
	5	ఇతర అప్పులు				1	గ్రామ సంఘం వాటాధనం		
3	సంఘంనకు వచ్చిన గ్రాంట్ల నిల్వలు					2	గ్రామ సంఘం పొదుపులు		
	1	మ్యాచింగ్ గ్రాంట్ / RF				3	స్త్రీనిధి పొదుపులు / డిపాజిట్లు		
	2	బ్యాంకు పావలా వడ్డీ / VLR			3	ముగింపు నిల్వలు			
	3	స్త్రీనిధి వడ్డీ లేని ఋణం వడ్డీ				1	నగదు నిల్వ		
						2	బ్యాంకు నిల్వ		
4	మిగులు ఆదాయం				4	మిగులు నష్టం			
	మొత్తం					మొత్తం			

వి.ఓ.ఏ సంతకం మొదటి లీడర్ సంతకం రెండవ లీడర్ సంతకం సి.సి. సంతకం ధృవీకరించినవారి సంతకం

(CBOA/APM/DPM/ADDL.DRDO)

సభ్యులు ఏర్పరుచుకున్న ఆస్తులు, పొందుచున్న ఆదాయ వివరములు :

క్ర.సం	సభ్యురాలి పేరు	అప్పు రకం			అప్పు మొత్తం			ఏర్పరుచుకున్న ఆస్తులు	ప్రస్తుత విలువ	సంఘంలో చెరక ముందు సంవత్సరం ఆదాయం	ప్రస్తుతం సంవత్సర ఆదాయం

మహిళా శక్తి పాట

మహిళా శక్తి ..ఇది మహిళా శక్తి

మగువలను మహారాణులు చేసే యుక్తి - ఇది మహిళా శక్తి " మహిళా"

పేదరిక బంధనాలు తెంచే శక్తి - ఇది మహిళా శక్తి
తరతరాల చీకట్లను తరిమే శక్తి - ఇది మహిళా శక్తి
అబలలను సబలలు గా మార్చే శక్తి - ఇది మహిళా శక్తి
సమాజం లో సమానతను తెచ్చే శక్తి - ఇది మహిళా శక్తి "మహిళా"

నైపుణ్య శిక్షణలు ఇచ్చే/అందించే శక్తి - ఇది మహిళా శక్తి
వ్యాపార మెళకువలు నేర్పే శక్తి - ఇది మహిళా శక్తి
పెట్టుబడి కొరతలను తీర్చే శక్తి - ఇది మహిళా శక్తి
మార్కెట్ లో మన సరుకులు అమ్మే శక్తి - ఇది మహిళా శక్తి "మహిళా "

మన బడులను మనమే మార్చే శక్తి - ఇది మహిళా శక్తి
అమ్మలకే అధికారం ఇచ్చే శక్తి - ఇది మహిళా శక్తి
మన పిల్లల భవిషత్ ను దిద్దే శక్తి - ఇది మహిళా శక్తి
మౌలిక సదుపాయాలు పెంచే/సమకూర్చే శక్తి - ఇది మహిళా శక్తి

"మహిళా "

ప్రతి చేతికి పనిని అందించే /ఇచ్చే శక్తి - ఇది మహిళా శక్తి
ప్రతి పైసకు భీమా కల్పించే శక్తి - ఇది మహిళా శక్తి
ప్రతి మనిషి కి ధీమా ను ఇచ్చే శక్తి - ఇది మహిళా శక్తి
ప్రతి గడప కు రక్షణ కల్పించే శక్తి - ఇది మహిళా శక్తి

"మహిళా "

మహిలలో చైతన్యం తెచ్చే శక్తి - ఇది మహిళా శక్తి
సమాజం లో అంతరాలు తుంచే శక్తి - ఇది మహిళా శక్తి
హక్కుల ను అందరికీ అందించే శక్తి - ఇది మహిళా శక్తి
మహిళలను నాయకులు గా చేసే శక్తి - ఇది మహిళా శక్తి " మహిళా"

మహిళా ఓ మహిళా ఆలోచించుమా

మహిళా ఓ మహిళా ఆలోచించుమా
ఆలోచనతో అడుగు వేయుమా - ముందడుగు వేయుమా "మహిళా"

అత్తా, కోడళ్ళ మధ్య ఎందుకమ్మా విభేధాలు
ఆడదానికాడదే శత్రువనే భావాలు
అత్తా ఓ అమ్మ కాదా ..కోడలు ఓ కూతురవద
కలిసి మెలిసి మీరు ఉంటె ఇల్లె గా స్వర్గ సీమ "మహిళా"

కొడుకు, కూతురు మధ్య ఎందుకమ్మ అసమానత
కన్న తల్లి నువ్వే గా- కన్న కడుపు నీదే గా
ఆడపిల్లలంటే అలుసు ఎందుకమ్మా
ఆవనిలోన తాను సాధించనిది ఏమిటమ్మా
"మహిళా"

ఇంటి పని, వంటపని, చేను పని, చెలక పని
ఎన్ని పనులు చేసినా విలువ నీకు లేదు గా
వంట ఇంటి కుందేలని - దమ్మిడీ కి కోరగావని
అవమాన పరిచేరూ - దుర్భాశాలాడేరూ "మహిళా"

వ్యాపారం చేయలేవా.. వ్యవహారం నడుప లేవా
ఉద్యోగం చేయలేవ - ఉపాధిని పొందలేవా
డబ్బు నువ్వు సంపాదించి ధైర్యం గా ఉండలేవా
వెక్కిరించి నోళ్లను ధిక్కరించి బ్రతుకలేవా "మహిళా"

రోగాలు, నొప్పులకు సంపాదన సగం పాయే
సంసారం ఈదటం దిన దినము గండమాయే/భారమాయే
పౌష్టికాహారం - తగ్గించును నీ భారం
ఆరోగ్య సూత్రాలు - భవిషత్తు కు మార్గాలు "మహిళా"

కులమూ, మతమంటూ మనకు అడ్డుగోడలు ఎందుకమ్మా
అందరిలో ఉన్నది ఒకే/ఎరుపు రంగు రక్తమే గా
కులం కుళ్ళు కడిగేద్దాం - మతం మత్తు వదిలిద్దాం
సంఘబలం చూపిద్దాం - సమిష్టి గా జీవిద్దాం "మహిళా"
తీసుకున్న అప్పు లు సరదాలకు నువ్ వాడితే,

ఆదాయం మించి, ఖర్చు అలవాటు గ మారితే

ఆదాయం ఎట్లా వచ్చు - అప్పు నువ్ ఎట్లా తీర్చు

అసలు, వడ్డీలు కలిసి, మోయలేని భారమవ్వు

నలుగురిలో పరువు పోయి, నగుబాటు అయ్యేవమ్మా   "మహిళా"

సంఘాలు పెట్టగానే - సమస్యలు తీరవమ్మ

పంచ సూత్రాలు -నువ్వు పద్ధతి గా పాటించు

జీవనోపాధుల కై అప్పుల ను వినియోగించు

ఆదాయం పెంపుకై - వ్యాపారం ప్రారంభించు

Song No.3

సంఘం పెట్టాలి చెల్లెమ్మ
సంఘం పెట్టాలి
మహిళలందరూ కలసికట్టుగా సంఘం పెట్టాలి

కూలి నాలి చేసే మహిళలు
ఎంతో కొంత దాచాలమ్మ
ఎంతో కొంత దాచాలమ్మ
అప్పుల బాధ పోవాలన్నా అవసరాలు తీరాలన్న
అవసరాలు తీరాలన్న
మహిళలు ముందుకు నడవాలి ఐకమత్యంగా సాగాలి
సంఘం పెట్టాలి చెల్లెమ్మ
సంఘం పెట్టాలి
మహిళలందరూ కలిసికట్టుగా సంఘం పెట్టాలి
చెల్లెమ్మ సంఘం పెట్టాలి

చిన్న చీమలను చూశారా ఎంతోకొంత దాచు కుంటయి ఎంతోకొంత దాచు కుంటయి
తేనెటీగలను చూశారా
తేనెను కొంత పొదుపు చేస్తయి తినేను కొంత పొదుపు చేస్తయి
ఈ జగతి లో బ్రతికే మనుషులు కూడా ...... ఓయ్
ఈ జగతిలో బ్రతికే మనుషులు కూడా ఎంతో కొంత పొదుపు చెయ్యాలి

సంఘం పెట్టాలి చెల్లెమ్మ
సంఘం పెట్టాలి
మహిళలందరూ కలిసికట్టుగా సంఘం పెట్టాలి.

Song No.4

మనం మారితే ఈ జనం మారురా ఈ జనం మారితే ఈ జగతి మారురా

ఎవరో మారాలి అంటూ ఎదురు చూడకు ముందు నీవు మారినప్పుడే అందముండురా.

చేప పట్టి ఇస్తే మనిషి చస్తే మారడు తనకు పట్టనేర్పి చూడు బాగుపడుతడు ముద్ద కలిపి నోట్లో పెడితే బుద్ధిరాదుర వాణ్ణి దద్దమ్మను చేయకుండా దారి చూపర

మనం మారితే

ఇటుక ఇటుక పేర్చి కడితే ఇళ్లవుతాది మనం కలిసి మెలిసి కష్ట పడితే కార్యమవుతది మేలుకోరా నిద్రనుండి కూలి సోదరా నువు తూలి సోలి నేల మీద కూలిపోకుర మనం మారితే

ప్రార్థన గీతం

జీవితాన గెలుపుందని నమ్మకాన్ని పెంచుదాం
స్వర్గమన్నదెక్కడున్నా నేలపైకి దించుదాం
జీవితాన వెలుగుందని నమ్మకాన్ని పెంచుదాం
స్వర్గమన్నదెక్కడున్నా నేలపైకి దించుదాం

గగనమెంత వురిమినా గిరికి చలనముండునా
గంగ పొంగిపొరలినా నేల భీతి చెందునా
ఆత్మబలం కూడగట్టి ... ఆకశాన్ని వంచుదాం
స్వర్గమన్నదెక్కడున్నా నేలపైకి దించుదాం

జీవితాన వెలుగుందని నమ్మకాన్ని పెంచుదాం
స్వర్గమన్నదెక్కడున్నా నేలపైకి దించుదాం

ఆకులన్నీ రాలినా వేసవి వెంటాడినా
చినుకు రాలకుండునా చిగురు వేయకుండునా
ఆశయాల నీరు పోసి ఆశలన్నీ పెంచుదాం
స్వర్గమన్నదెక్కడున్నా నేలపైకి దించుదాం

పేదరికం కసిరినా పెనుచీకటి ముసిరినా
పేలజనం మేలుకుంటే వేకువ రాకుండునా
అందుకున్న విజయాలను అందరికీ పంచుదాం
స్వర్గమన్నదెక్కడున్నా నేలపైకి దించుదాం

జీవితాన వెలుగుందని నమ్మకాన్ని పెంచుదాం
స్వర్గమన్నదెక్కడున్నా నేలపైకి దించుదాం.